http://www.agnidharanews.com

# అగ్నిధార

ఆదివారం 24 ఆగస్టు 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

**విలేకరులు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# తెలుగు సెంటిమెంట్ పండుతుందా?

- రైతులను ఆదుకునే పక్షానికే తాము ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతి ఇస్తామని బీఆర్ఎస్
- ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలుగువాడైన జస్టిస్ సుదర్శన రెడ్డిని గెలిపించుకోవడానికి తెలుగు రాష్ట్రాల ఎంపీలు అందరూ కలిసి రావాలని కూడా ఆయన కోరారు.
- గతంలో పీవీ నరసింహారావు ప్రధాని అయినప్పుడు ఆయన లోక్ సభకు ఎన్నిక అవ్వడానికి అప్పటి టీడీపీ అధినేత ఎన్టీ రామారావు మద్దతిచ్చిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేస్తున్నారు.



హైదరాబాద్

మోకాలికి... బోడిగుండుకు ముడిపెట్టడం అంటే ఇదే. రెండు లక్షల టన్నుల యూరియా సరఫరా చేసి రైతులను ఆదుకునే పక్షానికే తాము ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతి ఇస్తామని బీఆర్ఎస్ చెప్పడం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఆమల్లోకి రావాలంటే కాంగ్రెస్ అధ్వర్యంలో ఇండియా కూటమి అభ్యర్థి సుప్రీంకోర్టు రిటైర్డ్ న్యాయమూర్తి, జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డికి మద్దతివ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెబుతున్నారు. తెలుగువాడైన జస్టిస్ సుదర్శన రెడ్డిని గెలిపించుకోవడానికి తెలుగు రాష్ట్రాల ఎంపీలు అందరూ కలిసి రావాలని కూడా ఆయన కోరారు. గతంలో పీవీ నరసింహారావు ప్రధాని అయినప్పుడు ఆయన లోక్ సభకు ఎన్నిక అవ్వడానికి అప్పటి టీడీపీ అధినేత ఎన్టీ రామారావు మద్దతిచ్చిన విషయాన్ని రేవంత్ రెడ్డి గుర్తు చేస్తున్నారు. ఉప రాష్ట్రపతి ఎన్నికలో సెంటిమెంట్ రాజకీయాలు పనిచేసే అవకాశం తక్కువే. ప్రస్తుత రాజకీయ పరిస్థితులు కూడా అనుకూలంగా లేవు. కాగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అప్పాయింట్‌మెంట్ ఇస్తే తాను కలిసి మద్దతు కోరతానని రేవంత్ రెడ్డి అంటే, కాంగ్రెస్ ఒక చిల్లరపార్టీ అని, రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థికి మద్దతిచ్చే ప్రసక్తి లేదని బీఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షుడు కేటీఆర్ తేల్చేశారు. మరో వైపు తాము బీఆర్ఎస్ మద్దతు కోరలేదని కేంద్ర మంత్రి, బీజేపీ నేత కిషన్ రెడ్డి చెప్పారు. బీఆర్ఎస్‌తో సంబంధాలు పెట్టుకోవడానికి బీజేపీ ఇష్టపడడం లేదన్నమాట. తెలంగాణలో సొంతంగా అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్న నేపథ్యంలో బీజేపీ ఉపరాష్ట్రపతి ఎన్నిక విషయంలో కేసీఆర్‌ను సంప్రదించలేదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. మరోవైపు జస్టిస్ సుదర్శనరెడ్డి.. టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో తనకు సత్సంబధాలు ఉన్నట్టుగా మాట్లాడడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. బీఆర్ఎస్ తెలంగాణకు చెందిన పార్టీ. ఆ రాష్ట్రానికే చెందిన ప్రముఖుడు ఉపరాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్నప్పుడు ఆయనకు మద్దతివ్వడం ఒక నైతిక బాధ్యత. జస్టిస్ సుదర్శనరెడ్డి పట్ల వీరికి వ్యతిరేకత కూడా ఉండదు కానీ ఆయన కాంగ్రెస్ కూటమి పక్షాన పోటీలో ఉండడం ఇబ్బంది అవుతుంది. ఎందుకంటే రాష్ట్రంలో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామే అన్నట్టుగా బీఆర్ఎస్ పోటీపడుతోంది. అలాంటి సమయంలో రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అభ్యర్థికి మద్దతు ఇస్తే, కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు అయ్యాయన్న బీజేపీ - మిగతా 3లో



## ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు

- పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలకు నోటీసులు
- సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు
- స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ
- స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది.


## స్థానిక ఎన్నికలపై కసరత్తు



- సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ భేటీ..
- బీసీ రిజర్వేషన్, స్థానిక ఎన్నికలపై చర్చ
- కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది.

హైదరాబాద్


ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ సభ్యుల సమావేశం ముగిసింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల - మిగతా 3లో



## భారత్‌తో సమస్య ఉంటే..

### ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం

- దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయి
- భారత్–అమెరికా మధ్యవాణిజ్య చర్చలు దఇంకా కొనసాగుతున్నాయి
- అయితే మన దేశానికంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి
- మన రైతులు, చిన్నస్థాయి ఉత్పత్తిదారుల ప్రయోజాలను కాపాడేందుకే తమ ప్రాధాన్యత



## 2035 నాటికి భారత్‌కు సొంత అంతరిక్ష కేంద్రం

- అంతరిక్ష రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్నది
- ప్రధాని మోదీ అందించిన దిశ, దార్శనికతల ఆధారంగా చంద్రయాన్–4 మిషన్ మనకు సాకారమయ్యింది
- వీనస్ ఆర్బిటర్ మిషన్‌కు కూడా చేరువయ్యాం
- ఇస్రో చైర్మన్ వీ నారాయణన్

## యూరియా కొరత అధిగమించేందుకు సర్కార్ చర్యలు!

- రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయండి
- ఆర్ఎఫ్సీఎల్ సీఈఓ తెలంగాణ ఎన్ఎఫ్సీఎల్ సేల్స్ మేనేజర్‌లతో మంత్రి తుమ్మల సమావేశం
- రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
- రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు




హైదరాబాద్

ఆర్ఎఫ్సీఎల్ సీఈఓ అలోక్ సింగాల్ మరియు తెలంగాణ ఎన్ఎఫ్సీఎల్ సేల్స్ మేనేజర్, రాజేశ్ లతో సచివాలయంలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్ఎఫ్సీఎల్ నుండి రావలసిన యూరియా కోటాలో ఇంకా 62,473 మెట్రిక్ టన్నులు అందలేదని ఆర్ఎఫ్సీఎల్ ఎండీ దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రానికి సరఫరా ఆలస్యమవ్వడంతో రైతాంగం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారని మంత్రిగారు తెలిపారు. రైతుల పంటలపై ప్రతికూల ప్రభావం పడకముందే, రాష్ట్రానికి రావాల్సిన యూరియా సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రిగారు కోరారు. రాష్ట్రానికి రావాల్సిన యూరియా కోటా మొత్తాన్ని పూర్తిగా సరఫరా చేయాలని మంత్రి స్పష్టం చేశారు. ముందుగా - మిగతా 3లో

# భారత్‌తో సమస్య ఉంటే..
## ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం

**న్యూఢిల్లీ:** రష్యా నుంచి చమురును కొనుగోలు చేస్తోందన్న ఏకైక కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు సుంకాలు విధించడంపై కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగానే తమ ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని ఆయన మరోమారు స్పష్టం చేశారు. భారత్‌తో ఏదైనా సమస్య ఉన్న పక్షంలో ఈ దేశపు ఉత్పత్తులను కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు జైశంకర్ స్పష్టం చేశారు. 'ఎకనమిక్ టైమ్స్' ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో ఎస్ జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రష్యా చమురు కొనుగోలు విషయంలో భారత్‌పై వెల్లువెత్తుతున్న విమర్శల అంశాన్ని ప్రస్తావించారు. భారత్–అమెరికా మధ్యవాణిజ్య చర్చలు ఇంకా కొనసాగుతున్నాయన్నారు. అయితే మన దేశానికంటూ కొన్ని ప్రయోజనాలున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నదన్నారు. మన రైతులు, చిన్నస్థాయి ఉత్పత్తిదారుల ప్రయోజాలను కాపాడేందుకే తమ ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, వ్యాపార అజెండాతో వ్యవహరిస్తున్న అమెరికా యంత్రాంగానికి మద్దతు పలుకుతూ, కొందరు తమపై నిందలు వేయడం హాస్యాస్పదమని జైశంకర్ పేర్కొన్నారు. నిజంగా మీకు(అమెరికాకు) భారత్‌తో సమస్య ఉంటే, ఈ దేశపు చమురును, శుద్ధి చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేయకండి. వాటిని కొనాలంటూ మిమ్మల్ని ఎవరూ బలవంతం చేయడంలేదు. అవి మీకు నచ్చకపోతే కొనకండంటూ జైశంకర్ స్పష్టం చేశారు. అధ్యక్షుడు ట్రంప్ అదనపు సుంకాల గురించి పూర్తిగా ప్రకటించడానికి ముందే, తాము రష్యా చమురు అంశం గురించి అమెరికాతో తాము ఎలాంటి చర్చలు జరపలేమని జైశంకర్ అన్నారు.



**ట్రంప్ వ్యాఖ్యలను ఖండించిన విదేశాంగ మంత్రి**

భారత్ – పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్తతలను తగ్గించేందుకు తాము మధ్యవర్తిత్వం చేశామంటూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ తీవ్రంగా ఖండించారు. పాకిస్థాన్‌తో ద్వైపాక్షిక సంబంధాల్లో మూడో దేశం జోక్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోమని ఆయన స్పష్టంచేశారు. ఢిల్లీలో జరిగిన 'ఎకనామిక్ టైమ్స్ వరల్డ్ లీడర్స్ ఫోరమ్ 2025' సదస్సులో జైశంకర్ మాట్లాడుతూ.. ఈ ఏడాది మే నెలలో భారత్–పాక్ మధ్య నాలుగు రోజులపాటు నెలకొన్న ఉద్రిక్తతల సమయంలో అమెరికా జోక్యం చేసుకుని సయోధ్య కుదిర్చిందని ట్రంప్ పదేపదే చెబుతున్న మాటల్లో నిజం లేదని అన్నారు. 'పాకిస్థాన్‌తో మా సంబంధాల్లో మధ్యవర్తిత్వాన్ని మేం అంగీకరించబోమని 1970 నుంచి అంటే దాదాపు 50 ఏళ్లుగా దేశంలో ఒక జాతీయ ఏకాభిప్రాయం ఉంది' అని జైశంకర్ అన్నారు. భద్రత, ఆర్థిక సహకారం వంటి రంగాల్లో అమెరికా–పాకిస్థాన్ సంబంధాలు మళ్లీ బలపడుతున్న తరుణంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవలి కాలంలో పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ జనరల్ అసిమ్ మునీర్ రెండుసార్లు అమెరికాలో పర్యటించారు. ఈ పర్యటనల్లో వాణిజ్యం, ఆర్థికాభివృద్ధి, క్రిప్టోకరెన్సీ నిబంధనల వంటి అంశాలపై చర్చలు జరిగినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జైశంకర్ దేశ ప్రయోజనాల విషయంలో తమ ప్రభుత్వ వైఖరిని కూడా స్పష్టం చేశారు. 'రైతుల ప్రయోజనాలు, దేశ వ్యూహాత్మక స్వయంప్రతిపత్తి, మధ్యవర్తిత్వ వ్యతిరేకత వంటి అంశాల్లో ఈ ప్రభుత్వం చాలా నిక్కచ్చిగా ఉంది' అని ఎస్ జైశంకర్ అన్నారు. తమ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే వారు ఆ విషయాన్ని భారత ప్రజలకు ధైర్యంగా చెప్పాలని సవాల్ విసిరారు. 'రైతుల ప్రయోజనాలను కాపాడటానికి మీరు సిద్ధంగా లేరని ప్రజలకు చెప్పండి. వ్యూహాత్మక స్వయంప్రతిపత్తికి మీరు విలువ ఇవ్వడంలేదని చెప్పండి. మేం మాత్రం వీటికి కట్టుబడి ఉంటాం. వాటిని కాపాడుకోవడానికి ఏం చేయాలో అది చేస్తాం' అని జైశంకర్ గట్టిగానే అన్నారు.

# చైనాకు మోడీ ప్రోగ్రామ్ ఫిక్స్

**న్యూఢిల్లీ :** ఆగస్టు 31న జరిగే షాంఘై సహకార సంస్థ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇటీవలి కాలంలో, ముఖ్యంగా తూర్పు లడఖ్‌లో సరిహద్దు ఉద్రిక్తతల తరువాత, దెబ్బతిన్న భారతదేశం–చైనా సంబంధాలలో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. రెండు రోజుల జపాన్ పర్యటన తర్వాత ప్రధాని మోదీ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు చైనా నగరమైన టియాంజిన్‌లో పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రకటించింది.ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చైనాకు ఇది తొలి పర్యటన అవుతుంది. ప్రాంతీయ, ప్రపంచ గతిశీలత అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశం అమెరికా నుండి వాణిజ్య ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధాని మోదీ పర్యటన జరుగుతోంది. రష్యా చమురు భారత్ కొనుగోలును కొనసాగిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అమెరికా భారత దిగుమతులపై భారీ సుంకాలను విధించింది.



అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖ్యంగా అనేక భారతీయ వస్తువులపై సుంకాలను రెట్టింపు చేసి, వాటిని 50 శాతానికి పెంచారు.ఈ సవాళ్ల మధ్య, భారతదేశం వివిధ దేశాలతో కొత్త ఒప్పందాలను అనుసరించడం ద్వారా తన వాణిజ్య సంబంధాలను వైవిధ్యపరచడానికి చురుకుగా కృషి చేస్తోంది. ఆ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం ఈ ప్రాంతంలో భారతదేశం దౌత్యపరమైన చేరిక, ఆర్థిక వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలదని భావిస్తున్నారు న్యూఢిల్లీలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశం గురించి వివరాలను పంచుకుంటూ, భారతదేశం–చైనా రెండూ తమ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి స్థిరమైన పురోగతి సాధిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. "విదేశాంగ మంత్రి వాంగ్ యిని కలవడం ఆనందంగా ఉంది. గత సంవత్సరం కజాన్‌లో అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశం నుండి, భారతదేశం–చైనా సంబంధాలు ఒకరి ఆసక్తులు, సున్నితత్వాలను గౌరవించడం ద్వారా స్థిరమైన పురోగతిని సాధించాయి. ఆ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా టియాంజిన్‌లో మా తదుపరి సమావేశం కోసం నేను ఎదురు చూస్తున్నాను. భారత్–చైనా మధ్య స్థిరమైన, ఊహించదగిన, నిర్మాణాత్మక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడతాయి, "అని ఆయన సోషల్ మీడియా వేదికలో పోస్ట్ చేశారు.

# ధర్మస్థల హత్యలు అబద్దమే

**బెంగళూరు :** పుణ్యక్షేత్రం ధర్మస్థలలో సామూహిక అత్యాచారాలు, హత్యలు జరిగాయంటూ సంచలన ఆరోపణలు చేసిన ఫిర్యాదుదారుడిని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అదుపులోకి తీసుకుంది. ఇప్పటివరకూ ఈ కేసులో బాధితుల పక్షాన మాట్లాడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అతడి ఆరోపణలన్నీ కల్పితమని, అవాస్తవమని తేలడంతో ఈ చర్య తీసుకున్నట్టు అధికారులు వెల్లడించారు.గత కొంతకాలంగా, తన ముఖం బయటపడకుండా ముసుగు ధరించి ఒక వ్యక్తి ధర్మస్థలలో ఘోరాలు జరిగాయంటూ ఆరోపణలు గుప్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) అతడిని విచారణకు పిలిచింది. గంటల తరబడి సాగిన విచారణలో అతడు చెప్పిన విషయాలకు, వాస్తవాలకు పొంతన లేదని అధికారులు గుర్తించారు.తాను చేసిన ఆరోపణలకు సంబంధించి ఎలాంటి ఆధారాలు చూపించలేకపోవడంతో పాటు, చెప్పినవన్నీ కట్టుకథలని విచారణలో తేలింది. రెండు దశాబ్దాల కాలంలో ధర్మస్థల వ్యాప్తంగా బహుళ హత్యలు, అత్యాచారాలు మరియు ఖననాలు జరిగాయనే ఆరోపణలను ధర్మస్థల మంజునాథ స్వామి ఆలయ ధర్మాధికారి వీరేంద్ర హెగ్గడే తోసిపుచ్చారు. ఆయన ఆమె దర్యాప్తును కూడా స్వాగతించారు. చెప్పినట్టుగానే పదహారు ప్రదేశాలకు తీసుకెళ్ళి తవ్వకాలు కూడా జరిపించారు. భీమా తీసుకెళ్ళిన ప్రతీ చోటా ప్రత్యేక దర్యాప్తు బృందం చీఫ్ ప్రణబ్ మొహంతి నేతృత్వంలోని అధికారులు తనిఖీలు చేశారు. అయితే ఒక్క చోట తప్ప మరెక్కడా మృతదేహాలు దొరకలేదు. దాంతో పాటూ ఈ కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. భీమా దెబ్బకే సిట్ అధికారులకు తల తిరిగింది. ఇప్పుడు అతనికి తోడు.. ధర్మస్థల అంశం తెరపైకి వచ్చిన తర్వాత తన కుమార్తె మిస్ అయిందంటూ వచ్చిన సుజాత కూడా ఇప్పుడు మాట మార్చింది.సుజాతా భట్ అనే మహిళ ఇటీవల దక్షిణ కన్నడ పోలీసులను ఆశ్రయించారు. 2003లో తన కుమార్తె అనన్య భట్ స్నేహితులతో కలిసి ధర్మస్థలకు వచ్చి కనిపించకుండా



పోయిందని ఫిర్యాదు చేశారు. ఈ అంశంపై పోలీసులు దర్యాప్తు చేపట్టిన తరుణంలోనే, శుక్రవారం(ఆగస్టు 22) ఆమె తాను చెప్పిందంతా కట్టుకథేనని చెప్పింది. ఈ కట్టుకథ చెప్పడానికి గల కారణాన్ని కూడా సుజాత వివరించారు. "అనన్య భట్ పేరుతో తనకు కుమార్తె లేదు. ఆ ఫొటోలు కూడా సృష్టించినవే. ఈ కేసుతో సంబంధం ఉన్న ఇద్దరు ప్రముఖులు తనతో ఈ అబద్ధం చెప్పించారు" అని ఆమె వెల్లడించారు.ధర్మస్థలలో వందల మృతదేహాలను పూడ్చిపెట్టానని గతంలో భీమా అనే పారిశుద్ధ్య కార్మికుడు ఆరోపించాడు. ఇప్పటి వరకూ తానే ప్రత్యక్ష సాక్షి అంటూ వచ్చిన భీమా మాట మార్చారు. తనకు ఒకరు పుర్రె ఇచ్చి సిట్ అధికారులకు ఇవ్వమన్నారని, న్యాయస్థానంలో పిటిషన్ కూడా వారే వేయించారని చెప్పడంతో ఈ కేసు దర్యాప్తు అధికారులకు సవాలుగా మారింది. ఇప్పుడు సుజాతా భట్ యూటర్న్‌తో ఈ వ్యవహారం మరింత ఉత్కంఠ రేపుతోంది.దీంతో, తప్పుడు సమాచారం ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టించారన్న కారణంతో అతడిని అదుపులోకి తీసుకున్నట్టు సిట్ అధికారులు తెలిపారు. ఈ అరెస్ట్‌తో ధర్మస్థల కేసు అనూహ్య మలుపు తీసుకుంది.

## 2035 నాటికి భారత్‌కు సొంత అంతరిక్ష కేంద్రం



**న్యూఢిల్లీ:** భారతదేశం అంతరిక్ష రంగంలో కొత్త పుంతలు తొక్కుతున్నదని, 2035 నాటికి భారతదేశానికి సొంత అంతరిక్ష కేంద్రం, భారతీయ అంతరిక్ష స్టేషన్ ఏర్పాటవుతుందని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ పేర్కొన్నారు. ఆగస్ట్ 23 జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో నారాయణన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 2040 నాటికి భారతదేశ అంతరిక్ష కార్యక్రమం ప్రపంచంలోని ఇతర అంతరిక్ష కార్యక్రమాలకు సమానంగా ఉంటుందని నారాయణన్ అన్నారు. ప్రధాని మోదీ అందించిన దిశ, దార్శనికతల ఆధారంగా చంద్రయాన్–4 మిషన్ మనకు సాకారమయ్యింది. వీనస్ ఆర్బిటర్ మిషన్‌కు కూడా చేరువయ్యాం. 2035 నాటికి మనకు అంతరిక్ష కేంద్రం ఏర్పాటు కానుంది. ప్రధాని నెక్ట్స్ జనరేషన్ లాంచర్ కు ఆమోదం తెలిపారని ఇస్రో చైర్మన్ వీ నారాయణన్ పేర్కొన్నారు.

## భారత్ కీలక నిర్ణయం..
## ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేత



**న్యూఢిల్లీ:** భారత్ కీలక నిర్ణయం తీసుకున్నది. ట్రంప్ సుంకాల నేపథ్యంలో ఆగస్ట్ 25 నుంచి అమెరికాకు పోస్టల్ సేవలు నిలిపివేయనున్నది. ఈ మేరకు తపాలా శాఖ శనివారం ప్రకటించింది. అమెరికా సుంకాలకు సంబంధించిన మార్పులు ఈ నెల చివరి నుంచి అమలులోకి రానున్నట్లు తెలిపింది. ఈ నేపథ్యంలో ఆగస్టు 25 నుంచి ఆ దేశానికి పోస్టల్ కన్సైన్‌మెంట్‌లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ శనివారం వెల్లడించింది. కాగా, అమెరికా విధించిన టారిఫ్ డ్యూటీ కలెక్షన్ ప్రక్రియపై ఇంకా స్పష్టత రాలేదు. దీంతో ఆగస్ట్ 25 తర్వాత అమెరికాకు పోస్టల్ పార్శిల్స్‌ను తీసుకెళ్లబోమని పలు విమానయాన సంస్థలు ప్రకటించాయి. ఈ నేపథ్యంలో దీనికి అనుగుణంగా ఆగస్ట్ 25 నుంచి వంద డాలర్ల వరకు విలువైన లేఖలు, పత్రాలు, బహుమతి వస్తువులు మినహా మిగతా అన్ని రకాల వస్తువుల బుకింగ్స్‌ను నిలిపివేస్తున్నట్లు పోస్టల్ డిపార్ట్‌మెంట్ తెలిపింది. మరోవైపు ఇప్పటికే పార్శిల్‌లను బుక్ చేసుకున్న, పంపలేని కస్టమర్లు రీఫండ్ క్లెయిమ్ చేసుకోవచ్చని పోస్టల్ డిపార్ట్‌మెంట్ వెల్లడించింది. 'కస్టమర్లకు కలిగిన అసౌకర్యానికి తపాలా శాఖ తీవ్రంగా చింతిస్తోంది, వీలైనంత త్వరగా అమెరికాకు పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నాం' అని అధికారిక ప్రకటనలో పేర్కొంది.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇంట్లో ఈడీ రైడ్స్..
## నోట్ల కట్టలు.. నగల గుట్టలు

కర్ణాటకకు చెందిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కేసీ వీరేంద్రను ఈడీ(ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్) శనివారం అరెస్ట్ చేసింది. అక్రమ ఆన్‌లైన్ బెట్టింగ్ రాకెట్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణలపై గ్యాంగ్‌టక్‌లో ఆయన్ని అదుపులోకి తీసుకున్నట్లు ఈడీ వెల్లడించింది. వీరేంద్ర పలు అక్రమ బెట్టింగ్ వెబ్‌సైట్లు నడుపుతున్నట్లు ఈడీ గుర్తించింది.




ఆయన సోదరుడు కేసీ తిప్పేస్వామి దుబాయ్‌లో మూడు సంస్థలు ద్వారా గేమింగ్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు తేలింది. గ్యాంగ్‌టాక్‌లో కాసినో స్థలాన్ని లీజుకు తీసుకునే ప్రయత్నంలో ఉన్న సమయంలో వీరేంద్రను అరెస్ట్ చేశారు. ఈ బెట్టింగ్ రాకెట్ కార్యకలాపాలు దుబాయ్ కేంద్రంగా సాగుతున్నట్లు ఈడీ ప్రాథమికంగా గుర్తించింది. ఈ అరెస్టు క్రమంలో ముందుగా దేశవ్యాప్తంగా వీరేంద్రకు సంబంధించిన 30 ప్రాంతాల్లో ఈడీ ఏకకాలంలో దాడులు జరిపింది. 22, 23(శుక్ర, శని) తేదీల్లో సిక్కిం, కర్ణాటక, రాజస్థాన్, మహారాష్ట్ర, గోవాతో సహా పలు రాష్ట్రాల్లో ఈ దాడులు జరిగాయి. గోవాలోని ఐదు ప్రముఖ కాసినోలపై కూడా దాడులు జరిగాయి. ఈ సోదాల్లో లెక్కల్లో చూపని భారీ మొత్తంలో నగదు, బంగారం బయటపడ్డాయి. ఈడీ సోదాల్లో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతోంది. తనిఖీల్లో సుమారు రూ. 12 కోట్ల నగదు, రూ. 6 కోట్ల విలువైన గోల్డ్ ఆభరణాలు, 10 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. పట్టుబడిన నగదులో దాదాపు కోటి రూపాయల విలువైన విదేశీ కరెన్సీని కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. నాలుగు ఖరీదైన వాహనాలను సీజ్ చేయడంతో పాటు వీరేంద్రకు చెందిన 17 బ్యాంకు ఖాతాలను ఈడీ అధికారులు స్తంభింపజేశారు. రెండు బ్యాంక్ లాకర్లను కూడా తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు ఈడీ పేర్కొంది.

## 'ఇప్పుడు రక్తం, క్రికెట్ కలిసి ప్రవహిస్తున్నాయా'..
## ప్రధాని మోదీకి సంజయ్ రౌత్ ఘాటు లేఖ

ఆసియా కప్ లో భాగంగా భారత్ పాకిస్థాన్ దేశాల మధ్య క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ అనుమతి ఇవ్వడంపై శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్ తీవ్రంగా స్పందించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడాలన్న నిర్ణయం దేశ ప్రజలకు బాధ కలిగించే అంశమని, ఇది అమానుష చర్య అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఆయన ఒక లేఖ రాశారు. 'పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయుల రక్తం ఇంకా ఆరనేలేదు. వారి కుటుంబాల కన్నీళ్లు ఇంకిపోనేలేదు. ఇలాంటి పరిస్థితుల్లో పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మానవత్వం లేని చర్య' అని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. పాకిస్థాన్‌తో క్రికెట్ ఆడటం మన సైనికుల పరాక్రమాన్ని అవమానించడమే కాకుండా, కశ్మీర్ కోసం ప్రాణత్యాగం చేసిన శ్యామప్రసాద్ ముఖర్జీతో సహా ప్రతి అమరవీరుడిని అగౌరవపరచడమే అవుతుందని ఆయన విమర్శించారు. ప్రధాన మంత్రి, హోంమంత్రిత్వ శాఖ అనుమతి లేకుండా క్రీడా మంత్రిత్వ శాఖ ఇంత పెద్ద నిర్ణయం తీసుకోలేదని సంజయ్ రౌత్ తన లేఖలో పేర్కొన్నారు. దేశభక్తి కలిగిన పౌరుల మనోభావాలనే తాను ఈ లేఖలో వ్యక్తపరుస్తున్నానని తెలిపారు. భారత్–పాకిస్థాన్ మ్యాచ్‌లు దుబాయ్‌లో జరుగుతున్నాయని, ఒకవేళ మహారాష్ట్రలో జరిగి ఉంటే బాలాసాహెబ్ ఠాక్రే శివసేన వాటిని అడ్డుకుని ఉండేదని అన్నారు. కేంద్రం హిందుత్వం, దేశభక్తి కంటే పాకిస్థాన్‌తో క్రికెట్‌కే ప్రాధాన్యం ఇస్తూ దేశ ప్రజల మనోభావాలను కాలరాస్తున్నదని మండిపడ్డారు. కేంద్రం నిర్ణయాన్ని శివసేన (యూబీటీ) తీవ్రంగా ఖండిస్తోందని రౌత్ స్పష్టం చేశారు.

# తెలుగు సెంటిమెంట్ పండుతుందా?

-మొదటిపేజీ తరువాయి



ఆరోపణలకు బలం చేకూర్చినట్లవుతుందన్నది వారి భయం కావచ్చు. అలాగని బీజేపీ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతిస్తే బీజేపీ, బీఆర్ఎస్‌లు కలిసిపోయాయన్న కాంగ్రెస్ ప్రచారానికి బలం చేకూరినట్టు అవుతుంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌కు ఉన్న నాలుగు ఓట్లు ఎవరికి పడతాయన్నది ఆసక్తికరంగా మారింది. తటస్థంగా ఉండే అవకాశం ఉంది. పీవీ నరసింహారావు నంద్యాల నుంచి లోక్‌సభకు పోటీ చేసినప్పుడు టీడీపీ ఆయనకు మద్దతిచ్చిన మాట వాస్తవమే కానీ.. తరువాతి కాలంలో పీవీ తన ప్రభుత్వాన్ని కాపాడుకునేందుకు టీడీపీని చీల్చి ఏడుగురు ఎంపీలను కాంగ్రెస్‌లో చేర్చుకున్నారు. పైగా... పీవీ ప్రధానిగా ఉండగా.. ఆ తరువాత కూడా కాంగ్రెస్ పార్టీ ఆయనకు తగిన గౌరవం ఇవ్వలేదన్న విషయాన్ని బీజేపీ, బీఆర్ఎస్‌లు ఇప్పుడు ఎత్తి చూపుతున్నాయి. పీవీ మరణాంతరం ఆయన భౌతిక కాయాన్ని ఏఐసీసీ ఆఫీస్ ఆవరణలోకి అనుమతించలేదని ఆ పార్టీలు వ్యాఖ్యానిస్తున్నాయి. వీటికి కాంగ్రెస్ సమాధానం ఇచ్చే పరిస్థితి లేదు. ఇంకో విషయం. ప్రముఖ నేత నీలం సంజీవరెడ్డి తొలిసారి కాంగ్రెస్ అధికారిక అభ్యర్థిగా రాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పార్టీ నిర్ణయాన్ని కాదని స్వతంత్ర అభ్యర్థి వీవీ గిరికి మద్దతిచ్చారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ నీలం సంజీవరెడ్డికి కాకుండా వీవీ గిరికి మద్దతిచ్చింది. ఆ సమయంలో కాసు బ్రహ్మానందరెడ్డి సీఎంగా ఉన్నారు. అప్పుడు కూడా తెలుగు సెంటిమెంట్ పట్టించుకోలేదన్నమాట. నీలం సంజీవరెడ్డి రెండోసారి జనతా పార్టీ అభ్యర్థిగా ఏకగ్రీవంగా రాష్ట్రపతి పదవికి ఎన్నికయ్యారు. తెలుగువాడైన వెంకయ్యనాయుడు ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేసినప్పుడు తెలంగాణ కాంగ్రెస్ సపోర్టు చేసిందా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. అప్పట్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ గోపాలకృష్ణ గాంధీని బలపరిచింది.

ఇక ఏపీ విషయాన్ని చూస్తే రెండు సభలలో కలిపి తెలుగుదేశం కు 17 మంది ఎంపీల బలం ఉంది. జనసేనకు ఇద్దరు ఎంపీలు ఉన్నారు. బీజేపీకి ఆరుగురు సభ్యులు ఉన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్‌కు 11 మంది ఎంపీలున్నారు. తమకు మద్దతివ్వాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాద్ సింగ్ వైసీపీ అధ్యక్షుడు జగన్ ను కోరారు. రాజ్యాంగ పదవులకు ఎన్నిక జరిగినప్పుడు అనుసరించడానికి జగన్ ఒక పద్ధతి పెట్టుకున్నారు. ఆ ప్రకారమే ఎన్డీయేకు మద్దతిస్తున్నట్లు శాసనమండలిలో విపక్ష నేత బొత్స సత్యనారాయణ తెలిపారు. ఇక టీడీపీ, జనసేనలు ఎన్డీయేలోనే ఉన్నందున అవి సుదర్శనరెడ్డికి ఓటు వేసే పరిస్థితి లేదు. చంద్రబాబుకు, రేవంత్ రెడ్డి కు మధ్య సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ రాజకీయంగా ఉప రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ కూటమికి టీడీపీ మద్దతు ఇవ్వలేదు. కాకపోతే జస్టిస్ సుదర్శనరెడ్డి తనకు చంద్రబాబుతో ఉన్న సంబంధాల గురించి వ్యాఖ్యానించిన తీరు ఆసక్తికరంగా ఉంది. చంద్రబాబుతో ప్రత్యేక అనుబంధం ఉందని కాని, సంబంధం లేదని కానీ చెప్పలేనని ఆయన అంటున్నారు. 1995లో ఎన్టీఆర్, చంద్రబాబుల మధ్య జరిగిన న్యాయ పోరాటానికి సంబంధించి తీర్పు ఇచ్చిన బెంచ్‌లో తాను కూడా సభ్యుడనని ఆయన వెల్లడించారు. చంద్రబాబు మంచి, చెడు బేరీజు వేసుకోవచ్చని, సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఆయన సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని ఆయన అన్నారు. సుదర్శనరెడ్డి వ్యూహాత్మకంగా మాట్లాడినా చంద్రబాబు ఇప్పటికిప్పుడు ఎన్డీయేను కాదనే పరిస్థితి లేదు. కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి ఒక ప్రకటన చేస్తూ సుదర్శనరెడ్డికి మద్దతు ఇచ్చి తన కృతజ్ఞత తెలుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ చంద్రబాబుపై ఆశలు పెంచుకుంటున్నట్లుగా ఉంది. బీహారు శాసనసభ ఎన్నికలలో బీజేపీ కూటమి ఓడిపోతే, కేంద్రంలో మోడీ ప్రభుత్వం పడిపోయే అవకాశం ఉందని, చంద్రబాబు ఎన్డీయే నుంచి బయటకు వస్తారని కాంగ్రెస్ మహిళా విభాగం అధ్యక్షురాలు అల్కా లాంబా జోస్యం చెప్పారు. భవిష్యత్తులో ఏమి జరుగుతుందో చెప్పలేం కాని చంద్రబాబుతో కాంగ్రెస్‌కు ఉన్న రహస్య సంబంధాలను ఆమె తెలియచేసినట్లుగా ఉంది. రేవంత్ రెడ్డి ద్వారా రాహుల్ గాంధీతో చంద్రబాబు హాట్ లైన్ పెట్టుకున్నారని ఇప్పటికే మాజీ సీఎం జగన్ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. తెలంగాణ వరకు చూస్తే లోక్ సభలో కాంగ్రెస్‌కు ఎనిమిది, రాజ్యసభలో ముగ్గురు సభ్యులు ఉన్నారు. బీజేపీకి 8 మంది లోక్‌సభ సభ్యులు ఉన్నారు. ఎంఐఎంకు ఒకటి, బీఆర్ఎస్‌కు నాలుగు రాజ్యసభ స్థానాలూ ఉన్నాయి. ఈ రకంగా చూస్తే సుదర్శనరెడ్డికి కేవలం ఈ 12 మంది మద్దతు మాత్రమే లభించే పరిస్థితి ఉంది. కాగా తెలుగు సెంటిమెంట్‌ను రేవంత్ రెడ్డి వాడితే, బీజేపీ కూటమి తమిళ సెంటిమెంట్ వాడే అవకాశం ఉంటుంది. అక్కడ మెజార్టీ స్థానాలు డీఎంకే పార్టీకి ఉన్నాయి. కాంగ్రెస్, డీఎంకేలు ఒకే కూటమిలో ఉన్నాయి. అక్కడ బీజేపీ పక్షాన ఒక్క ఎంపీ కూడా లేరు. అన్నాడీఎంకేకు మాత్రం ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఉన్నారు. మిగిలిన వారు డీఎంకే, కాంగ్రెస్ కూటమికి చెందినవారే. అయినప్పటికీ తమిళనాడుకు చెందిన బీజేపీ నేతను ఉప రాష్ట్రపతి పదవికి పోటీలో దించారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని బీజేపీ ఈ ఎంపిక చేసి ఉండవచ్చు. పోటీచేస్తున్న రాధాకృష్ణన్ తన సొంత రాష్ట్రమైన తమిళనాడులో, సుదర్శనరెడ్డి తెలుగు రాష్ట్రాల నుంచి మెజార్టీ మద్దతు పొందలేరన్నమాట. కాగా బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పదే,పదే ప్రస్తావిస్తున్న కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి రెడ్డి అగ్రవర్ణాలకు చెందిన ప్రముఖుడిని అభ్యర్థిగా ఎలా పెడతారని బీజేపీ, బీఆర్ఎస్‌లు ప్రశ్నిస్తున్నాయి. సుదర్శనరెడ్డి గెలిస్తే బీసీ రిజర్వేషన్లకు కేంద్రంలో ఆమోదం తెలిపే అవకాశం ఉంటుందని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఇది కూడా మోకాలికి, బోడు గుండుకు ముడిపెట్టడమే. కాగా ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్ బీసీ వర్గానికి చెందినవారని బీజేపీ ప్రచారం చేస్తోంది. అందువల్ల కాంగ్రెస్ బీసీ కార్డు ఈ సందర్భంగా పనిచేసే అవకాశం ఉండదు. మొత్తం మీద జస్టిస్ సుదర్శనరెడ్డిని ఎంపిక చేయడం ద్వారా కాంగ్రెస్ లో రేవంత్ రెడ్డి తన పరపతి పెంచుకునే అవకాశం ఉంది. అంతకు తప్ప ఆయన ప్రయోగించిన తెలుగు సెంటిమెంట్ కాని, బిసి రిజర్వేషన్ ల వాదన కాని ఫలించే పరిస్థితి కనిపించడం లేదు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు..



**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ తాజాగా నోటీసులు ఇచ్చారు. పార్టీ ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో నిన్న ఐదుగురికి నోటీసులు పంపించారు. నేడు మరో ఐదుగురికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చారు. కాగా, న్యాయ నిపుణులతో చర్చించిన తర్వాత నోటీసులు ఇచ్చినట్టు తెలుస్తోంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై ఉత్కంఠ నెలకొంది. దీంతో, తెలంగాణ రాజకీయాలు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. అయితే, స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు నేతలు తిరిగి బీఆర్ఎస్ గూటికి చేరుతారా? లేక రాజీనామా చేస్తారా? అనేది తేలాల్సి ఉంది. ఇక, బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరారంటూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డికి స్పీకర్ నోటీసులు జారీ చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని ఆ నోటీసులలో పేర్కొన్నారు. అదేవిధంగా మరో నలుగురు ఎమ్మెల్యేలకు కూడా స్పీకర్ నుంచి నోటీసులు అందినట్లుగా సమాచారం. అయితే, స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులపై ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు వచ్చిన నోటీసులకు త్వరలోనే సమాధానమిస్తానని అన్నారు. తాను అసలు పార్టీ మారలేదని.. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లలేదని స్పష్టం చేశారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నానని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. మరోవైపు.. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు ఇంకా స్పీకర్ నోటీసులు అందలేదు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగి జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందిన సంజయ్. ఆ తర్వాత కాంగ్రెస్‌తో కలిసి పనిచేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్. అయితే, కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం తీసుకోకపోవడంతో ఎమ్మెల్యేకి నోటీసులపై ఉత్కంఠ నెలకొంది. ఇప్పటివరకూ బీఆర్ఎస్‌కు రాజీనామా చేయని సంజయ్. దీంతో, సంజయ్‌కు నోటీసులు ఇస్తారా? లేదా? అని స్థానికంగా చర్చ నడుస్తోంది.


# సర్కారీ ఆఫీసుల్లో.. సోలార్ వెలుగులు

**మెదక్ :** ప్రభుత్వ కార్యాలయాల్లో సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సౌరశక్తి వినియోగాన్ని ప్రోత్స హించడంతో పాటు కరెంట్ బిల్లుల భారం తగ్గించుకోవాలని భావిస్తోంది. ఆదిశగా చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ క్రమంలో దృష్టి సారించిన యంత్రాంగం సంగారెడ్డి జిల్లాలోని ఆయా ప్రభుత్వ భవనాలు, వాటికి వినియోగిస్తున్న విద్యుత్ కనెక్షన్ల వివరాల సేకరణలో నిమగ్నమైంది. ఈ నెల 29లోగా పూర్తిస్థాయి సమాచారం సేకరించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించినప్పటికీ భారీ వర్షాల నేపథ్యంలో ఆలస్యమైంది. తదుపరి ఆదేశాలకు అనుగుణంగా ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టనున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. దీంతో బిల్లులు భారీగా వస్తున్నాయి. సరిపడా నిధు లు లేని కారణంగా పలు శాఖలు కరెంట్ బిల్లులు సైతం చెల్లించలేని పరిస్థితి. రూ.కోట్ల లో బకాయిలు పేరుకుపోతున్నాయి. ఇది ప్రభుత్వానికి తీవ్ర భారమవుతోంది. దీనిపై దృష్టి సారించిన సర్కారు జిల్లాలోని ఆసుపత్రులు, అంగన్వాడీలు, పాఠశాలలు, పంచా యతీ, ఇతర కార్యాలయాల భవనాలపై సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ప్లాంట్లను టీజీ రెడ్కో ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా యం త్రాంగం ప్రభుత్వ కార్యాలయాల భవనాల గుర్తింపునకు కసరత్తు చేపట్టింది. ఇటీవల అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ భవనాల వివరాలు అందించాలని ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో కార్య దర్శులు వివరాలు సేకరిస్తుండగా , మున్సిపల్ పరిధిలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నారు. భవనంపై కప్పు విస్తీర్ణం, విద్యుత్ కనెక్షన్ కేటగిరీ, నెల వారీగా వినియోగం వంటి సమాచారం సేకరిస్తున్నారు. విద్యుత్ వినియోగం తక్కువగా ఉండే చోట ఎల్టీ, ఎక్కువగా ఉన్న భవన సముదాయాలపై హెచ్టీ సర్వీసులతో కూడిన ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నారు. కలెక్టరేట్, జిల్లా ఆసుపత్రి వంటి విశాల భవనా లపై 100 కిలోవాట్లకు పైబడి సామర్థ్యంతో కూడిన ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు. క్షేత్రస్థాయి సమాచారం ఆధా రంగా ప్రతిపాదలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతారు. బడ్జెట్ కేటాయింపులకు అనుగుణంగా ఏర్పాటు చేయనున్నారు. తద్వారా విద్యుత్ ఆదాతో పాటు, పర్యావరణ పరిరక్షణకు ప్రయోజకనకరంగా ఉం టుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.



## వానాకాలానికి యూరియా కొరత

## చిన్నారెడ్డి ధ్వజం




అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా : రాష్ట్రానికి అవసరమైన యూరియా సరఫరాను కేంద్రం కుట్రపూర్వకంగానే అడ్డుకుంటోందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్‌చైర్మన్ డాక్టర్ జీ. చిన్నారెడ్డి ఆరోపించారు. ఈ వానాకాలానికి 8.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావలసి ఉండగా ఇప్పటి వరకు కేవలం 5.36 లక్షల టన్నులు మాత్రమే అందాయని, దాంతో దాదాపు మూడు లక్షల టన్నుల కొరత ఏర్పడిందని ఆయన పేర్కొన్నారు. రైతుల ప్రయోజనాలను పట్టించుకోకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సప్లై నిలిపివేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి జీ. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. రాంచందర్ రావు రైతుల పక్షాన నిలిచి ప్రధాని వద్ద ఒత్తిడి తీసుకురావాలని సూచించారు. కానీ రైతుల కష్టాలు తెలియని రాంచందర్ రావు అసంబద్ధ వ్యాఖ్యలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. బీ.ఆర్. ఎస్. ప్రభుత్వ కాలంలోనూ 2018, 2023 సంవత్సరాల్లో యూరియా కొరత ఏర్పడిందని గుర్తుచేశారు. అప్పట్లో నల్లగొండలో రైతులు యూరియా కోసం క్యూ కట్టిన ఘటనను రేవంత్‌రెడ్డి స్వయంగా చూసారని, సమస్యలు పరిష్కరించకుండా ఏడుగురు వ్యవసాయ శాఖ అధికారులను సస్పెండ్ చేసిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదని అన్నారు. గత మూడు సంవత్సరాల గణాంకాలను ప్రస్తావించిన చిన్నారెడ్డి 2023లో 10.51 లక్షల మెట్రిక్ టన్నుల అవసరానికి 8.75 లక్షల టన్నులు, 2024లో 10.89 లక్షల టన్నుల అవసరానికి 8.14 లక్షల టన్నులు మాత్రమే, 2025లో 8.3 లక్షల టన్నుల అవసరానికి కేవలం 5.42 లక్షల టన్నులే కేంద్రం పంపిందని తెలిపారు. రాష్ట్ర రైతుల ప్రయోజనాలను మోడీ ప్రభుత్వం గాలికి వదిలేసిందని తీవ్రంగా విమర్శించారు. అయినా కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అధికారులు నిరంతరంగా కేంద్రంతో సంప్రదింపులు జరుపుతూ, యూరియా రవాణాకు రైళ్లు, ఇతర ఏర్పాట్లు చేస్తున్నారని వివరించారు. ఈ సీజన్‌లో వరి, పత్తి, మొక్కజొన్న సాగు విస్తీర్ణం భారీగా పెరిగిందని, రైతుల కోసం ప్రభుత్వం అన్నిరకాల చర్యలు తీసుకుంటోందని చిన్నారెడ్డి స్పష్టం చేశారు.

## వైభవంగా పరమశివుడికి లక్ష

## బిల్వార్చన మహాపూజ



అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)" సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం చీలపల్లి గ్రామంలోని భద్రకాళి సమేత వీరభద్రేశ్వర దేవస్థానంలోని శివ లింగానికి శ్రావణమాసం ముగింపు శ్రావణమాసం చివరి అమావాస్య సందర్భంగా కృష్ణచైతన్యనందగిరి మహా స్వామి ఆధ్వర్యంలో శనివారం భక్తులు లక్ష బిల్వార్చన మహాపూజను నిర్వహించారు,అనంతరం మహాహారతి గావించి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం ఆలయ సన్నిధిలో అన్నదానం చేశారు అలాగే మండల కేంద్రమైన రాయికోడ్‌లో కూడా భద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామికి అభిషేకం ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు, మన రాష్ట్రం నుండే కాకుండా కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి భద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామిని దర్శించుకున్నారు అలాగే ఆలయ సన్నిధిలో ఎల్గోయి గ్రామ వాస్తవ్యులు సంగయ్యస్వామి కుటుంబ సభ్యులు అన్నప్రసాదా వితరణ చేశారు.

## శంకరపట్నం కస్తూరిబా పాఠశాలలో

## 9 మంది విద్యార్థులపై ఎలుకల దాడి

**కరీంనగర్ :** నెల క్రితం సైదాపూర్ మహాత్మా జ్యోతిరావు పూలే సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల పై ఎలుకల దాడి ఘటన మరవక ముందే శంకరపట్నం కస్తూర్బా బాలికల విద్యాలయంలో తొమ్మిది మంది విద్యార్థులపై ఎలుకలు దాడి చేసి గాయపర్చడం కలకలం సృష్టిస్తుంది. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కస్తూర్బా బాలికల విద్యాలయం లో విద్యార్థినుల పై ఎలుకలు దాడి చేశాయి. ఒకే సారి తొమ్మిది మంది విద్యార్థినుల పై దాడి చేసి గాయపర్చాయి. దీంతో భయాందోళాలకు గురైన విద్యార్థినులు సంబంధిత ప్రిన్సిపాల్ కు సమాచారం అందించడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. విషయం తెలిసి స్థానిక ఏంఈఓ కస్తూర్బా బాలికల విద్యాలయానికి చేరుకొని విచారణ చేశారు. తొమ్మిదో తరగతి చదువుతున్న ఐదుగురు విద్యార్థుల పై ఎలుకలు దాడి చేసిన మాట వాస్తవమేనని వారికి చికిత్స అందించామని తెలిపారు. ఎలుకలు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించామన్నారు. అయితే కస్తూర్బా పాఠశాల నుండి తొమ్మిది మంది విద్యార్థినులు ఎలుకలు కరిచాయని వచ్చారని వారికి చికిత్స అందించామని ఆసుపత్రి వైద్యులు తెలిపారు. బైట్

## వైన్స్ టెండర్లలో అరెకటికలకు ప్రభుత్వం

## 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలి

**మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించిన అరెకటిక అభివృద్ధి సంఘం ప్రతినిధులు**

**హైదరాబాద్ :** మటన్ వృత్తి- సారా వృత్తి జన్మత: ఐన అరెకటికలకు ప్రభుత్వం వైన్స్ టెండర్లలో 30శాతం ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని అరెకటిక అభివృద్ధి సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం సచివాలయం లో సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఎక్సైజ్ శాఖా మంత్రి జూపల్లి కృష్ణ రావును కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అరెకటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అద్యక్షులు భూంపల్లి అశోక్ దాదా, ఉపాధ్యక్షులు జి రమేష్, కె.వెంకటేశ్వర్ , ఎం నాగ శేషు జాయింట్ సెక్రెటరీ జె.శ్రీనివాస్, ట్రెజరర్ కేడి దినేష్, కేడి గోపాల్ జి, మొదలగు వారితో కలిసి మాట్లాడారు. మాదే అయినా మాకు గత ప్రభుత్వం 2021 సం.లో నూతన ఎక్సైజ్ పాలసీలో సైతం అన్యాయం చేసింది. అప్పటి ఎక్సైజ్శాఖా మంత్రి గౌడ్లకు 15%, ఎస్సీలకు 10%, ఎస్టీలకు 5% ఏ మాత్రం సంబంధంలేని వీరికి కట్టబెట్టిండు. మాకు న్యాయం చేయండని అనేక ఉద్యమాలు చేసినా, మెమోరాండాలు ఇచ్చినా మా అరె కటికలకు న్యాయం జరుగలేదు. ఏ ఒక్కటి ఇవ్వలేదు. మా సుటన్ వృత్తిపై 9 మేకల మండీలపై ప్రతియేటా ప్రభుత్వానికి కోట్లాది రూపాయల ఆదాయం వస్తుంది. యాభైకి పైగా ఉన్న అంగళ్ళపై కోట్లాది రూ.ల ఆదాయం వస్తుంది.

## ఆలయంలో ప్రత్యేక పూజలు



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** జహీరాబాద్ నియోజకవర్గం జరా సంఘం మండలం లోని బర్దిపూర్ ఆశ్రమం లో శ్రావణమాసం ముగింపు శని అమావాస్యను పురస్కరించుకొని బరిదిపూర్ ఆలయంలో వెలసిన శనేశ్వరుని దర్శించుకునీ ప్రత్యేక పూజలు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేంద్ర పేరటైజ్ హెూటల్ దగ్గర మంత్రి కి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో జరాసంగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్, జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి. నరసింహారెడ్డి,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు పి. నాగిరెడ్డి, సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, జరాసంఘం టెంపుల్ చైర్మన్ చంద్రశేఖర్ బర్దిపూర్ గ్రామ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, మొగుడంపల్లి మాజీ ఎంపీపీ ప్రియాంక గుండారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బి గోపాల్, కిరణ్ గౌడ్, హుగెల్లి గ్రామ అధ్యక్షులు నరసింహారెడ్డి, రాయిపల్లి గ్రామ అధ్యక్షులు సంజీవరెడ్డి,మాజీ సర్పంచ్ కిషన్ రాథోడ్, యువజన కాంగ్రెస్ నాయకులు ఉదయ్ శంకర్ పటేల్ నల్ల ప్రతాపరెడ్డి మల్లికార్జున్, సునీల్ బి. ప్రవీణ్ కుమార్ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు అధైర్య పడవద్దు

**జిల్లాలో యూరియా కొరత లేదు...**

**కృత్రిమ కొరతకు తెరలేపిన బిజెపి బి ఆర్ ఎస్ నాయకులు...**

**అవగాహనరాయిత్యంతో మాట్లాడుతున్న మంత్రులు కిషన్ రెడ్డి బండి సంజయ్...**




**అగ్నిధారన్యూస్ సుల్తానాబాద్** వర్షాకాలం పంటలకు సరిపడా యూరియా ను జిల్లాలో పకడ్బందీగా సరఫరా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ సాగు జరుగుతున్న పంటను అంచనా వేసి సింగిల్ విండో ఫర్టిలైజర్ల ద్వారా రైతులకు యూరియాను అందిస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్కడ ఇబ్బందులు లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని సుల్తానాబాద్ సింగిల్ విండో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాష్ట్రానికి యూరియాను అందించడంలో వైఫల్యం చెందారని ఎద్దేవా చేశారు. జిల్లా వ్యాప్తంగా రెండు లక్షల 76, వేల పై చిలుకు పంటలు సాగుబడి అవుతోందని 28 లక్షల ఒక వంద 95 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని అన్నారు. పెద్దపల్లి, రామగుండం, మంథని, ధర్మారం అన్ని మండలాలలో రెండు లక్షల 50 వేల ఎకరాలు సాగు జరుగుతుందని మరో 15 వేల ఎకరాలు రైతులు వరి నాట్లు వేస్తున్నారని పేర్కొన్నారు. ఎస్సారెస్పీ ద్వారా చెరువులు కుంటలు సమృద్ధిగా ఉండడంతో సాగు బడికి రైతులు ముందుకు వచ్చారని వ్యవసాయ అధికారులు అంచనా వేశారని పేర్కొన్నారు. నెలవారీగా యూరియాను అందిస్తున్నామని జిల్లా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో 21 వేల 581 మెట్రిక్ టన్నుల యూరియా మార్కెట్లో ఉందని పేర్కొన్నారు. కొత్తగా వేసే సాగు బడికి 65 టన్నుల యూరియా అవసరము పడుతుందని తెలిపారు. రైతులు యూరియా కోసం ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఎవరికి ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కొన్నారు. పెద్దపల్లి నుండి ఇతర ప్రాంతాలకు యూరియా తరలిపోకుండా నాలుగు చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటివరకు 65 నుండి 70 శాతం యూరియా ను రైతులు వినియోగించుకున్నార ని తెలిపారు. రామగుండంలో ఉన్న ఎరువుల ఫ్యాక్టరీ 78 రోజులుగా మూతపడి ఉందని దానిని సరిచేసి తెరిపించే బాధ్యత కేంద్ర ప్రభుత్వానికి లేదా అని అన్నారు. తెలంగాణకు నష్టం జరుగుతోందని ఎంపీలు పార్లమెంటులో ప్రశ్నించిన స్పందించడం లేదని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ లు, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి కేంద్ర మంత్రి జేపీ నడ్డా ను కలిసి యూరియా అందించాలని అడిగిన కేంద్రం స్పందించకపోవ డం హాస్యాస్పదమన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు ఏమి మాట్లాడు తున్నారో అర్థం అయ్యే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తెలంగాణకు యూరియా కావాలని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ల నిరసనకు ప్రియాంక గాంధీ మద్దతు పలికి తెలంగాణకు యూరియా ను అందించాలని కోరారని పేర్కొన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడే మాటల్లో స్పష్టత లేదని యూరియా ఇచ్చిన వారికి మద్ద ఇస్తామని తెలపడం సిగ్గుచేటని యూరియా కృత్రిమ కొరత సృష్టించేది బిఆర్ఎస్ నాయకులేననీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, రాజేశ్వర్ రెడ్డి, డి దామోదర్ రావు,అబ్బయ్య గౌడ్,చిలుక సతీష్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ఇందిరమ్మ చీరలు

**హైదరాబాద్ :** తెలంగాణలో దసరా పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు శుభవార్త చెప్పేందుకు రెడీ అవుతోంది. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు కానుక ఇవ్వాలని భావిస్తోంది. దీనిలో భాగంగా రాష్ట్రంలోని మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను కానుకగా ఇవ్వనుంది. గతంలో బతుకమ్మ చీరల పేరుతో వీటిని పంపిణీ చేసేది. కానీ ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరల పేరుతో వీటిని అందిస్తోంది. త్వరలోనే వీటి పంపిణీని ప్రారంభించనున్నారు.దసరా అంటే తెలంగాణలో చాలా పెద్ద పండుగ. దసరా సందర్భంగా తెలంగాణలో ఎంతో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తుంటారు. మిగతా పండగల సంగతి ఎలా ఉన్నా సరే దసరాకు మాత్రం ప్రతి ఒక్కరు తమ కుటుంబంతో కలిసుండాలని కోరుకుంటారు. అందుకే ఉద్యోగ, ఉపాధి నిమిత్తం ఎక్కడెక్కడో ఉన్న వారు సైతం సొంత గ్రామాలకు చేరుకుంటారు. కుటుంబంతో కలిసి సంతోషంగా పండుగ చేసుకుంటారు. ఇక దసరా పెద్ద పండుగ కావడంతో ప్రభుత్వాలు కూడా పండుగ వేళ ప్రత్యేకంగా కానుకలు ఇస్తుంటాయి. ఈక్రమంలో తాజాగా బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలకు సర్కార్ మంచి బహుమతి అది కూడా రెండు ఇవ్వాలని భావిస్తోంది. ఆ వివరాలు..తెలంగాణలో దసరా పెద్ద పండుగ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక కానుక ఇచ్చేందుకు రెడీ అవుతోంది. అదే ఇందిరమ్మ చీరలు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో వీటిని పంపిణీ చేసేది. ఈసారి కాంగ్రెస్ గవర్నమెంట్ ఇందిరమ్మ చీరల పేరుతో మహిళలకు బతుకమ్మ కానుక ఇవ్వనుంది. దీనిలో భాగంగా ప్రభుత్వం మహిళా పొదుపు సంఘాలకు అందించే 'ఇందిరమ్మ' చీరల ఉత్పత్తిని వేగవంతం చేసింది. పొదుపు సంఘాల్లోని మహిళలకు ఒక్కొక్కరికి రెండు చీరలను ఉచితంగా పండుగ కానుకగా ఇచ్చేందుకు రేవంత్ సర్కార్ రెడీ అవుతోంది. ఇందుకోసం సిరిసిల్ల నేతన్నలకు సర్కార్ ఆర్డర్ ఇచ్చింది.

## సురవరం సుధాకర్ రెడ్డికి సిపిఐ నివాళి



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి అంబేద్కర్ చౌక్‌లో సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ "సురవరం ఆశయం, ఎర్రజెండా మరణించవు. ఆయన ప్రజల కోసం, సమసమాజం కోసం నిరంతరం పోరాడారు. పదవుల కోసం కాకుండా ప్రజా అభ్యున్నతే ఆయనకు ముఖ్యమైంది" అన్నారు.కార్యక్రమంలో కళావతమ్మ, జనజ్వాల, శ్రీనివాస్ గౌడ్, గోపాలకృష్ణ, కృష్ణవేణి, జయమ్మ, ఏఐవైఎఫ్ నాయకులు కుతుబు, మహేష్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం అమలులో లోపాలు కమిషన్ సభ్యులకు వినతి




**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ సభ్యులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించేందుకు విచ్చేయగా, వనపర్తి జిల్లా సమాచార హక్కు చట్ట దరఖాస్తుదారులు వినతి పత్రాలు సమర్పించారు.పీవీ నరసింహారావు, బోరెడ్డి అయోధ్యరెడ్డి, వైష్ణవిల సమక్షంలో గజరాజుల తిరుమలేష్, హెూవదేకర్ అభిలాష్ తదితరులు డి ఎం హెచ్ ఓ డీఈవో ,ఎం ఆర్ వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయాలు వంటి విభాగాల్లో అసంపూర్ణ సమాచారం ఆలస్యం, బాధ్యతా రాహిత్యం జరుగుతున్నాయని వివరించారు.దరఖాస్తు ఇచ్చిన 30 రోజులు పూర్తైనా సరైన సమాచారం ఇవ్వకపోవడం, "మా పరిధిలో లేదు" అంటూ అధికారులు తప్పించుకోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమాచార హక్కు చట్టం కింద అన్ని కార్యాలయాల్లో పకడ్బందీగా చర్యలు తీసుకొని పూర్తి స్థాయి సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలని కమిషన్ సభ్యులను వినతి దారులు కోరారు.

## నానో యూరియా వాడడం వల్ల అధిక లాభాలు




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** ఉమ్మడి గండీడ్ మండల ఏవో నరేందర్. మాట్లాడుతూ నానో యూరియా వాడడం వల్ల పంట అధిక దిగుబడి ఉంటుంది అని ఏవో నరేందర్, పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ అన్నారు, సాధారణ యూరియా కంటే నానో యూరియా వాడడం వల్ల వ్యవసాయానికి సులభతరం చేసుకోండి అని రైతులకు సూచించారు. సాధారణ యూరియా యొక్క 45 కేజీల బస్తాకి బదులుగా నానో యూరియా 500 మి.లీ సరిపోతుంది అని సూచించారు. సాధారణ యూరియా ఎకరాకు రెండు బస్తాలు అవసరమైతే నానో యూరియా 500 మి లీ సరిపోతుందని మరియు నానో యూరియా పంటపై నేరుగా పిచికారి చేస్తాం కాబట్టి పంట యొక్క అన్ని భాగాలకు అంది సులభంగా చేరుతుందని తెలిపారు. పగిడాల్ గ్రామానికి చెందిన రైతు బంగారు కృష్ణయ్య, కురువ కృష్ణ ప్రభు నాయక్ రెడ్డిపల్లి గ్రామానికి చెందిన రైతు సంద్రస్ రాములు, లింగాయపల్లి గ్రామానికి చెందిన యువ రైతు హనుమన్ పల్లి భాస్కర్ మరియు ఇతర రైతులు నేరుగా ముందుకు వచ్చి నానో యూరియాను కొనుగోలు చేశారు.

## ఘనంగా మహోనీయుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జయంతి ఉత్సవాలు



**అగ్ని ధార న్యూస్ వనపర్తిజిల్లా:** వనపర్తి రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం వనపర్తి రెడ్డి కళ్యాణ మండపం, నాగవరంలో మహోనీయుడు రాజా బహదూర్ వెంకట రామారెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు తలకంటి నారాయణరెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం సభలో మాట్లాడుతూ రాజా బహదూర్ వెంకట రామారెడ్డి నిజాం కాలంలో ఉన్నత పోలీసు అధికారిగా సేవలందించారని, ఐక్యతకు మారుపేరుగా నిలిచారని, పేద కులాలను ఉద్ధరించే దిశగా తన సంపాదన అంతా వినియోగించి ఆ కాలంలోనే రెడ్డి హాస్టల్‌ను ఏర్పాటు చేసి మహోనీయుడిగా నిలిచారని నాయకులు కొనియాడారు.ప్రత్యేక కార్యక్రమంగా ఈ ఏడాది కూడా పలువురు రెడ్డి ఉద్యోగులను సన్మానించి ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులకు ఉపకార వేతనాలు మంజూరు చేశారు. పుచ్చల నిఖిల్‌కు రూ.25,000, వర్షిత్ కుమార్ రెడ్డికి రూ.20,000, హరిప్రియకు రూ.20,000, కృష్ణప్రియకు రూ.20,000, ప్రదీప్ కుమార్ రెడ్డికి రూ.15,000 ఉపకార వేతనాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, మహబూబ్‌నగర్ వనపర్తి జిల్లాలకు చెందిన రెడ్డి సోదరులు, సోదరీమణులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కార్యదర్శి మెగా రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రేమ్ నాథ్ రెడ్డి,యోగానంద రెడ్డి, శేషిరెడ్డి, సుధాకర్ రెడ్డి తదితరులు కూడా పాల్గొని మహోనీయుడి జయంతిని ఘనంగా నిర్వహించారు.

## బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాం ప్రారంభం

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ రాజమౌని దాది ప్రకాశముని వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినంద నీయమని రక్తదాన శిబిరంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి అధికార ప్రతినిధి బాలాజీ సింగ్ మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్ డాక్టర్ శివరాం డాక్టర్ యశోద భాయ్ తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని గాంధీ నగర్ లో వినాయక చవితిని పురస్కరించుకొని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ బావండ్ల మంజుల మధు శనివారం ఉచితంగా కాలనీ వాసులకు మట్టి గణపతి పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు అందరూ మట్టి గణపతిని పూజించి పర్యా వరణాన్ని కాపాడాలని వారు సూచించారు అందరూ కలిసికట్టుగా పండుగను జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## సురవరం సుధాకర్ రెడ్డి పోరాట స్ఫూర్తి, అందరికీ స్ఫూర్తిదాయకం

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సీపీఐ అగ్ర నాయకులు,నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తంచేశారు.ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని చెప్పారు.సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారనీ నల్లగొండ పార్లమెంటు సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దమని వెల్లడించారు. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. వారి కుటుంబానికి, మిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.

## సుధాకర్ రెడ్డి ఆశయాలు యువతకు మార్గదర్శకం గంగవరం రామకృష్ణారెడ్డి

**పదవులు కాకుండా ఆశయాల దిశగా సాగాలి**

**సుధాకర్ రెడ్డి జీవితం యువతకు స్ఫూర్తి**

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**మహానేత సురవరం సుధాకర్ రెడ్డి సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘననివాళులర్పించిన వనపర్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అభ్యర్థి గంగవరం రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజల కోసం, ఆశయాల కోసం అహర్నిశలు కృషి చేసిన నాయకులలో సుధాకర్ రెడ్డి ఒకరని, అలాంటి నాయకుల జీవితం యువతకు స్ఫూర్తి కావాలని ఆయన పేర్కొన్నారు."రాజకీయాలను కేవలం పదవుల కోసం కాకుండా సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో చూడాలి. ఆశయాలే మనల్ని నిలబెడతాయి, పదవులు తాత్కాలికం. సుధాకర్ రెడ్డి జీవితం అందుకు అద్భుతమైన ఉదాహరణ" అని రామకృష్ణారెడ్డి తెలిపారు.అలాగే ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో, రైతు కార్మికుల సమస్యల పరిష్కారంలో సుధాకర్ రెడ్డి చూపిన తపన విశేషమని ఆయన గుర్తు చేశారు. యువత ఆయన చూపిన ఆశయాలు తమ జీవన మార్గంగా చేసుకోవాలని రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

## పాత పెన్షన్ విధానాన్ని వెంటనే అమలు చేయాలి

**టీఎస్ సిపిఎస్ ఈ యు మహబూబ్ నగర్ జిల్లా**

**ప్రధాన కార్యదర్శి కె.యం.చంద్రకాంత్**




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** టీఎస్ సిపిఎస్ ఈ యు రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం స్థితప్రజ్ఞ పిలుపు మేరకు గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నం. 28 కి వ్యతిరేకంగా ఆగస్ట్ 23 ను బ్లాక్ డే గా పరిగణిస్తూ ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేస్తూ జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, జిల్లా పరిషత్ కార్యాలయం, జిల్లా నీటి పారుదల కార్యాలయం, కలెక్టరేట్ లలో నిరసన తెలిపి జీవో నం.28 ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి కెఎం చంద్రకాంత్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు పాతపెన్షన్ విధానాన్ని పునరుద్దరించే సువర్ణావకాశాన్ని కాలరాస్తూ గత ప్రభుత్వం నిరంకుశ ధోరణితో జి.ఓ.నం.28 ద్వారా పీఎఫ్ఆర్డిఎ తో తెలంగాణ రాష్ట్రం అగ్రిమెంట్ చేసుకొని సిపీఎస్ ఉద్యోగుల జీవితాలను చీకటిమయం చేయటం జరిగింది. ప్రభుత్వ , ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట యమపాశంగా మారిన సిపియస్ విధానాన్ని రద్దు చేసి వెంటనే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కు ప్రభుత్వం పెట్టే భిక్ష కాదు అని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లేని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేసి పాత పెన్షన్ సాధించేదాక విరమించేది లేదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ కి జీవో నం 28 ను రద్దు చేసే విధంగా ప్రభుత్వానికి ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆకాంక్షను తెలియచేయాలని వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు రాజీవ్ రెడ్డి, టీఎస్ సిపిఎస్ ఈ యురాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, ఇనాయత్,కృష్ణారెడ్డి, రామానాయుడు, వెంకటేష్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు బాల్ రాజ్, గండీడ్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు విజయ్, అడ్డకల్ మండల అధ్యక్షులు భాస్కర్, పీఆర్ఎంఈఏ అధ్యక్షులు శ్రీనివాస రావు, కుర్మయ్య, శాంసన్, ప్రియాంక,నీలిమ, ఖురేషి, శ్రీనివాస్, అశోక్, సయ్యద్, శేఖర్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# యూరియా పై ఆందోళన వద్దు


- రాష్ట్రానికి సరఫరా పెంచేందుకు అన్ని రకాల చర్యలు
- ఆర్ఎఫ్సీఎల్ లో ఉత్పత్తి పునరుద్ధరణపై మార్గనిర్దేశం
- సచివాలయంలో మంత్రులు తుమ్మల, శ్రీధర్ బాబు సమీక్ష



**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్రానికి యూరియా సరఫరాను పెంచేందుకు మా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని, ప్రతిపక్షాల దుష్ప్రచారంతో రైతులు ఆందోళనకు గురి కావొద్దని మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారు.రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్సీఎల్) యాజమాన్యం, వ్యవసాయ శాఖ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులతో శనివారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఎఫ్సీఎల్ లో ఉత్పత్తి నిలిచిపోవడానికి గల కారణాలపై ఆరా తీశారు.ఈ సీజన్ లో 145 రోజుల్లో 40 రోజులు మాత్రమే ప్లాంట్ పనిచేయడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.తరచూ ఇలాంటి పరిస్థితులు తలెత్తుతుంటే శాశ్వత చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ఆర్ఎఫ్సీఎల్ సీఈవో అలోక్ సింఘాల్ ను ప్రశ్నించారు.మిమ్మల్ని మేం కేవలం వ్యాపారవేత్తలుగా మాత్రమే చూడటం లేదని, రాష్ట్రాభివృద్ధిలో మాతో కలిసి నడిచే భాగస్వామిగా చూస్తున్నామని స్పష్టం చేశారు.ప్లాంట్ పునరుద్ధరణకు రూపొందించిన యాక్షన్ ప్లాన్ ను సమీక్షించి మార్గనిర్దేశం చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తెలంగాణను చూడొద్దన్నారు.రామగుండంలో ఉత్పత్తి ప్రారంభమయ్యే వరకు ఆర్ఎఫ్సీఎల్ మాతృ సంస్థ ఎన్ఎఫ్ఎల్ కు సంబంధించిన ఇతర ప్లాంట్ల నుంచి తెలంగాణకు ప్రతి రోజు ఒక రేకు యూరియాను సరఫరా చేసేలా చొరవ చూపాలని కోరారు.ఈ విషయంలో మీకేమైనా ఇబ్బందులుంటే కేంద్రంతో మాట్లాడి పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటుందని భరోసానిచ్చారు.ఈ సమావేశంలో స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్ రావు, ఆర్ఎఫ్సీఎల్ రామగుండం యూనిట్ హెడ్, జీఎం రాజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని డివిజన్ లో యూరియా కొరత లేదు

- మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక సహకారం
- కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ మంథని :** రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సహకారంతో మంథని డివిజన్ లో యూరియా కొరత లేదని కిసాన్ సేల్ జిల్లా అధ్యక్షులు ముస్కుల సురేందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.మంథని డివిజన్ లోని ప్రాథమిక సహకార సంఘాలలో యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని సురేందర్ రెడ్డి తెలిపారు.యూరియా బస్తాల కోసం వచ్చే రైతులు పట్టాదారు పాసుపుస్తకం ఆధార్ జిరాక్స్ పత్రాలను తమ వెంట తీసుకురావాలని కోరారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో రైతులకు యూరియా కోసం ఎలాంటి ఇబ్బందులు కలగకుండా యూరియా నిల్వలు సరిపడ ఉన్నాయన్నారు. రైతులు ఏమాత్రం అధైర్య పడవద్దని, రైతులకు యూరియా కొరత లేకుండా వ్యవసాయ అధికారులు తగు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.కొందరు కావాలని యూరియా నిల్వలు లేవని అసత్య ప్రచారాలు చేస్తున్నారని, యూరియా కావలసిన రైతులు సహకార సంఘంలో సంప్రదించగలరని కోరారు.యూరియా మంథని నుంచి అక్రమంగా తరలిపోకుండా వ్యవసాయ శాఖ అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

## మత్స్యశాఖ సమస్యలను పరిష్కరించాలి.

జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి



**అగ్నిధార న్యూస్ మంథని :** హైదరాబాద్ లోని మంత్రి కార్యాలయంలో రాష్ట్ర మత్స్యశాఖ మంత్రి వాకిడి శ్రీహరి ని పెద్దపల్లి జిల్లా డైరెక్టర్ పోతరవేని క్రాంతి కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి మత్స్యశాఖ సమస్యలను వివరించారు. వాటిలో ముఖ్యంగా ఇప్పటికే ఆలస్యం అయినా ఉచిత చేప పిల్లలను త్వరితగతిన నాణ్యమైన సైజ్ గల చేప పిల్లలను పంపిణీ చేయాలని, అదే విధంగా మత్స్య కార్మికులకు కొత్త పథకాలను పెట్టి వారికి అండగా నిలవాలని మంత్రి ని కోరగ దానికి మంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రభుత్వం రూ.123 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని ఈ సంవత్సరం నుండి వీలైనంత త్వరగా నాణ్యమైన చేప పిల్లలను పంపిణీ చేస్తామని మత్స్యకార్మికులకు నూతన పథకాలకు రూపకల్పన జరుగుతుందని మంత్రి తెలిపారు.

## ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

- జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్
- ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి
- టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పరిశ్రమల అధికారి

**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టిఓఎం సిఓఎం) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు.టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ (32.76-34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్‌స్ట్రక్షన్ వర్కర్: (?19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ (6-10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.టామ్ కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

# టీపియూఎస్ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి విజ్ఞాపన పత్రం



**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో మంథని మండలం తాసిల్దార్ కి విజ్ఞాపన పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ...సి.పి.ఎస్ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తన మానిఫెస్టోలో తెలిపిన విధంగా ఓ.పి.ఎస్ పాత పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు పరచాలని వినతి పత్రంలో కోరడం జరిగిందన్నారు. ఈ కొత్త పెన్షన్ విధానమైన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం 2004 నుండి ఉద్యోగంలో చేరిన ఉద్యోగులందరికీ వర్తించే విధంగా అప్పటి ప్రభుత్వం అమలు పరచగా, ఈ కొత్త పెన్షన్ విధానంలో ఉద్యోగులు చాలా నష్టపోయి పెన్షన్ వచ్చే అవకాశం లేకుండా పోతున్నదని ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి వచ్చినట్లయితే 100 రోజుల లోపల పాత పెన్షన్ విధానాన్ని అమలు పరుస్తామని ఈ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తామని ప్రకటించడం జరిగిన విషయం అందరికీ తెలిసినదే. మరి ప్రజలందరూ, ఉద్యోగులందరూ ఈ ప్రభుత్వానికి పట్టం కట్టి అధికారంలోకి రావడానికి దోహద పడితే, కోరి తెచ్చుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలు పూర్తి చేసుకున్న మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఇప్పటికైనా ఈ ప్రభుత్వం వెంటనే నూతన పెన్షన్ విధానాన్ని రద్దు పరచి పాత పెన్షన్ విధానాన్ని అమలు పరచాలని ఉద్యోగులందరూ కోరుతున్నారని తెలిపారు.దశల వారి ఉద్యమంలో భాగంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయాల్లో తాసిల్దార్ లకు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఆలే రవీందర్, డి. శంకరయ్య తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు బోనాల రవీందర్ పాల్గొన్నారు.

# విదేశాల్లో ఉపాధి అవకాశాలు

కలెక్టరేట్ లో అవగాహన సదస్సు

- జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్
- ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలి
- టామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా పరిశ్రమల అధికారి

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** ఆగస్టు 26న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్‌లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా పరిశ్రమల అధికారి ఏ. కీర్తి కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టిఓఎం సిఓఎం) ద్వారా రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు.టామ్ కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ, ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (14-16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( 32.76-34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్‌స్ట్రక్షన్ వర్కర్: (?19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఫిజీ ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ / సర్వీస్ టెక్నీషియన్ ( 6-10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (?12 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఆగస్టు 26న పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, జిల్లా పరిశ్రమల కేంద్రం, గది నం. 231 ఆగస్టు 26 వరకు సంప్రదించాలని జిల్లా పరిశ్రమల అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

# మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల సరఫరా

**అగ్నిధార న్యూస్ మంథని :** తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ యాంత్రీకరణ పథకం ఎస్ఎంఏఎం 2025 లో భాగంగా సన్న చిన్న కారు, ఎస్సి, ఎస్టీ, మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీ పై వ్యవసాయ యంత్రాల సరఫరా చేస్తున్నారు.అందులో భాగంగానే మంథని మండలానికి గాను సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందుబాటులో ఉన్నాయని మంథని వ్యవసాయ సంచాలకులు అంజని మిశ్రా తెలిపారు .అందులో బ్యాటరీ స్ప్రేయర్స్ అందుబాటులో ఉన్నవి మొత్తం - 238. జనరల్ కేటగిరి లో - 187 ఎస్సీ కేటగిరిలో -35, ఎస్ టి కేటగిరీలో - 16, పవర్ ఆపరేటర్ స్ప్రేయర్స్ మొత్తం - (47) జనరల్ కేటగిరి - 36, ఎస్సీ కేటగిరి - 8, ఎస్ టి కేటగిరీలో - 3, రోటోవేటర్స్ మొత్తం - (14) జనరల్ కేటగిరి - 10, ఎస్సీ కేటగిరి - 2,ఎస్ టి కేటగిరీలో - 2, సీడ్ కం ఫర్ట్ డ్రిల్లర్ మొత్తం - (1) జనరల్ కేటగిరి - 1, ట్రాక్టర్ చే నడపబడిన యంత్రాలు అనగా (కల్టివేటర్లు, ఎంబి క్లౌ మొదలగునవి) మొత్తం- (14) జనరల్ కేటగిరి -10, ఎస్సీ కేటగిరి-2, ఎస్ టి కేటగిరీలో - 2, బ్రష్ కట్టర్ మొత్తం (5) జనరల్ కేటగిరి - 3,ఎస్సీ కేటగిరి-1, ఎస్ టి కేటగిరీలో - 1, పవర్ వీడర్(1 ), పవర్ టిల్లర్ (2), జనరల్ కేటగిరి -1,ఎస్సీ కేటగిరి-1, స్ట్రా బెలర్ (2),జనరల్ కేటగిరి -1,ఎస్ టి కేటగిరీలో - 1, బండ్ ఫార్మర్(1) అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ పరికరాలు కావలసిన రైతులు సంబంధిత మండల వ్యవసాయ కార్యాలయంలో ఈ నెల 30 లోపు దరఖాస్తు ఇవ్వగలరని కావల్సిన పత్రాలు :

1. అప్లికేషన్ ఫారం
2. 3 పాస్ సైజ్ ఫోటోలు
3. పట్టాదారు పాసుపుస్తకం
4. ఆధార్ కార్డు
5. ట్రాక్టర్ సంబంధిత యాత్రలకు ఆర్ సి బుక్ జీరాక్స్

పై తెలిపిన పత్రాలతో సంబంధిత మండల వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఒక ప్రకటనలో కోరారు.

## పలిమెల నూతన మండల పరిషత్ కార్యాలయం నిర్మాణానికి నిధులు మంజూరు

- ప్రభుత్వం నుండి కోటి యాభై లక్షలు మంజూరు
- తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని నియోజకవర్గంలోని అతిమారుమూల ప్రాంతమైన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని పలిమెల మండలానికి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు శనివారం రోజు తెలంగాణ ప్రభుత్వం నుండి పలిమెల నూతన మండల పరిషత్ కార్యాలయానికి కోటి 50 లక్షల రూపాయల నిధులను ప్రభుత్వం మంజూరు చేయడం జరిగింది. మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర పంచాయితీ రాజ్ మంత్రి సీతక్క కి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.పలిమెల మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఉండడం వల్ల మారుమూల ప్రాంతమైన ఈ మండలంలో గ్రామాలైన పంకెన, పలిమెల, దమ్మూరు, సర్వాయిపేట, లెంకల గడ్డ, మోదేడు, నీలంపల్లి, ముకునూరు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేసే విధంగా ఉపయోగపడుతుంది. పలిమెల నూతన మండల పరిషత్ నిర్మాణానికి కోటి 50 లక్షలు ప్రభుత్వం నుండి మంజూరు కావడం పై మండలంలోని ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల ప్రజలు మంత్రి శ్రీధర్ బాబు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## ఆగస్టు 24 వరంగల్ బహిరంగ సభను జయప్రదం చేయండి

ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నాయకుల పిలుపు

ఆదివాసి హక్కులపై ముద్రించిన వరంగల్ సభ పోస్టర్ల విడుదలచేసిన ప్రజా సంఘాల నాయకులు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం),:** మావోయిస్టుల ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కగార్‌ను తక్షణమే నిలిపివేయాలని ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమన్వయకర్త ముడిమడుగుల మల్లన్న, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, పౌర హక్కుల సంఘం నాయకులు వినోద్ రత్నకుమార్ లు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రామగుండం కార్పొరేషన్ న్యూ పోరాటపల్లి గ్రామంలో ఆదివాసి సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు సోయం జనార్ధన్ అధ్యక్షతన ఆపరేషన్ కాగార్ పై ముద్రించిన వరంగల్ సభ పోస్టర్లను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లా డుతూ మధ్య భారతంలో అటవీ సంపదను కాపాడుతున్న ఆదివాసీలను ఆపరేషన్ కగార్ పేరుతో చంపేయడం దారుణమన్నారు. ఆదివాసీల హక్కులకు భంగం కలిగించే విధం గా కేంద్రం వ్యవహరిస్తున్న తీరు అమానుష మన్నారు. ఆదివాసీల జీవించే హక్కును హరిస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టేందుకు ప్రజలు ప్రజా సంఘాల నాయకులు ముందుకు రావాలన్నారు.ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్, ఇంకా ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. మేధావులు, బుద్ధి జీవులు, సంఘాల నాయకులు, విద్యార్థులు, జర్నలిస్టులు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్రం చంద్రయ్య, ఆత్రం భూమయ్య, రమేష్, హరీష్ , నరసయ్య, చిట్టెం చీకటయ్య, పెద్దులు, భీమన్న, స్వామి, కుమార స్వామి, అనసూర్య, ఆత్రం నాగేష్, శంకర్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# భావితరాల కోసం 'మూసీ' ప్రక్షాళన చేసి తీరుతాం

- నీటి వనరుల పరిరక్షణలో రోల్ మోడల్ గా తెలంగాణ
- ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది
- ఐటీపీఐ సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు

**అగ్నిధార న్యూస్ మంథని :** సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారు. మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోంది. భావి తరాల కోసం ప్రక్షాళన చేసి తీరుతాం.వెనక్కి తగ్గేదే లేదు. నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతాం అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు స్పష్టం చేశారు.ఇన్స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా(ఐటీపీఐ) తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హెూటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు.భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు.పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శం గా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయోచ్చన్నారు.వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఐటీపీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(టెక్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీపీఐ తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## వెల్జాల్ గ్రామంలో అంగరంగ వైభవంగా ఖిల్లా మైసమ్మ బోనాలు

మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఖిల్లా మైసమ్మ బోనాల ఉత్సవాలలో గ్రామం లోని మహిళలు బోనాలు ఎత్తుకొని నృత్యాలు చేస్తూ పెద్ద ఎత్తున మార్కెట్ కమిటీ డైరెక్టర్ చల్లా వెంకట్ రెడ్డి ప్రజలతో కలిసి పాల్గొన్నారు. సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ ఖిల్లా మైసమ్మ తల్లి ఆశీస్సులు వెల్జాల్ గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో బోనాలను జరుపుకోవాలని కోరుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డితో పాటు మాది ఎంపీటీసీ మల్లె కేడి అంబాజీ, మాజీ ఉపసర్పంచ్ లు బి నర్సింలు అజీజ్ మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్ మాజీ వార్డ్ సభ్యులు ఎస్ విజయ్ కుమార్, శ్రీరాములు, ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్ శేఖర్ యాదవ్,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్ రాములు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలం జిల్లెల్లగ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం అనారోగ్యంతో బాధపడుతు నాప రాములమ్మ మరణించడం జరిగింది. మృతి విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నెంబర్ మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మృతుడి కుటుంబ సభ్యులకు రూ.3వేలు ఆర్థిక సహాయం చేశారు. మృతురాలి కుటుంబానికి అన్నివేళలా అండగా ఉంటానని తెలిపారు ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ నాయక్,దేవాలయ చైర్మన్ రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రవి, కాంగ్రెస్ పార్టీ జిల్లెల్ల ఎస్సీ సెల్ మహేందర్, మాజీ వార్డ్ నెంబర్ పాండురంగారెడ్డి, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు నాపమల్లయ్య, మాజీ వార్డ్ నెంబర్ ఆంజనేయులు, శ్రీశైలం, శ్రీహరి, రమేష్, జంగయ్య, తోటపల్లి నరసింహ, ఆంజనేయులు, పాల్గొన్నారు.

## రామచంద్రారెడ్డి మరణం విషాదకరం

జైపాల్ రెడ్డినీ పరామర్శించిన ఎమ్మెల్యే కసిరెడ్డినారాయణరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత సహోకులు మరియు వారి బంధువు జైపాల్ రెడ్డి తండ్రి రామచంద్రారెడ్డి అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, ఎనుముల కృష్ణారెడ్డి ఉప్పునుంతల మండలములోని తిరుమలాపూర్ గ్రామంలోని వారి నివాసానికి చేరుకొని మృతమదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు,మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కమిటీ




**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సిపిఐ ఎంఎల్ మాస్ ప్రజా పంథా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గ్రామాలలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ అంతర్గాం మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నాచేసి, వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు ఆడెపు శంకర్ పెంద్యాల రమేష్ లు మాట్లాడుతూ గత 14 నెలలు నుండి గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికలు లేకపోవడంతో గ్రామ సమస్యలు తీవ్రంగా ఉన్నాయి గ్రామాలకు బడ్జెట్ సరిపడా లేక డ్రైనేజీలు శుభ్రంగా లేక దోమలు ఈగలు విద్రుంబిస్తూ విష జ్వరాలు వ్యాపిస్తున్నాయి వీటిని నియంత్రించడానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం వీధి దీపాలు ఎప్పటికప్పుడు పెట్టకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు వర్షాల కారణంగా రోడ్లు పూర్తిగా పాడైపోయాయి నీరు బురద ఉండడంతో గ్రామాలలో రాకపోకల సమస్యలు ఎదురవుతున్నాయి మరియు అర్హత కలిగిన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరుతున్నాం వితంతు పింఛన్లు మంజూరు చేయడంలో జాప్యం జరగడంతో మహిళలు ఆవేదన చెందుతున్నారు వెంటనే ఇవ్వాలని కోరుతున్నాం అంతర్గాం మండల కేంద్రంలో ఉన్న డబల్ బెడ్రూంలో నిరుపేదలకు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అదేవిధంగా గ్రామాలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాం లేని యెడల పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమం చేపడతామని తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు కోడిపుంజుల లక్ష్మీ కట్ట తేజేశ్వర్లు మార్త రాదక్క జిల్లా కమిటీ నాయకుడు గూడూరు వైకుంఠం డివిజన్ నాయకులు తిగుట్ల రామయ్య పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బండి అశోక్ కొట్టే తిరుపతి పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు చిలుక శంకర్ రాజేష్ లతో పాటు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సెప్టెంబర్ 31న ఖని లో కాంటాక్ట్ కార్మికుల జిల్లా సదస్సు

ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ

**అగ్ని ధార న్యూస్ ,( రామగుండం ):** గోదావరిఖనిలో సెప్టెంబర్ 31న కాంటాక్ట్ కార్మికుల జిల్లా సదస్సు నిర్వహించ తలపెట్టినట్లు ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ,సహాయ కార్యదర్శి ఏ.వెంకన్న తెలిపారు.శనివారం గోదావరిఖని ఐ ఎఫ్ టీ యు కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యు) పెద్దపల్లి జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంటాక్ట్ ఔట్సోర్సింగ్,స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.దేశవ్యాప్తంగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ స్కీం వర్కర్ల సమస్యల పరిష్కారంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చందాయన్నారు.వివిధ పరిశ్రమలు ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్,స్కీం వర్కర్లు అనేక సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేస్తున్నారన్నారని కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని వాపోయారు. ఇప్పటికైనా కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి జిల్లాలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఆస్పత్రులు పరిశ్రమలు సింగరేణి,ఎన్ టి పి సి,ఆర్ ఎఫ్ సి ఎల్,బసంత నగర్ తదితర పరిశ్రమల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్ల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న అన్ని డిపార్ట్మెంట్ కాంట్రా క్ట్ కార్మికులకు సింగరేణి లాభాల్లో 15శాతం వాటా చెల్లించాలని,సింగరేణి యాజమాన్యం సీ.ఎం.పి.ఎఫ్ లెక్కలను ఆన్ లైన్ చేయడంలో వైఫల్యం చెందిందనీ,ఇప్పటికైనా సింగరేణి కాంటాక్ట్ కాంట్రాక్ట్ కార్మికుల సీ.ఎం.పి.ఎఫ్ వివరాలను ఆన్ లైన్ చేయాలని డిమాండ్ చేశారు.కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్,స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించకుంటే భవిష్యత్తులో పెద్ద ఎత్తున కార్మిక వర్గం ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.అన్ని రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఐ ఎఫ్ టీ యు జిల్లా అధ్యక్షులు ఈ.నరేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.అశోక్,ఉపాధ్యక్షులు చిలుక శంకర్,సహాయ కార్యదర్శి కే.మొగిలి కోశాధికారి డి.బుచ్చమ్మ జిల్లా నాయకులు ఈ.రామకృష్ణ ఐ.రాజేశం జి.మల్లేశం ఎం.దుర్గయ్య పి. స్వామి,బి.కొమరయ్య తోట్ల రాయమల్లు,ఎడ్ల రవికుమార్,బండ పద్మ,ఎం. కాంతయ్య ఎన్.రాజేందర్ పి.రమేష్, గట్టయ్య లింగయ్య శారద సమ్మక్క శ్రీనివాస్ పాల్గొన్నారు.

## తెలంగాణ పౌరుషం ఉన్నోల్లం గాజులు పెట్టుకొని కూర్చోలేదు

మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ ఉద్యమం సమయంలోనే బీఆర్ఎస్ నాయకుల పై,కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టారు అని ఇప్పుడు ఈ కేసులకు భయపడేది లేదు అని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లాలోని కొంత మంది పోలీసులు కాంగ్రెస్ పార్టీకి సపోర్టుగా పని చేస్తున్నారు. రేపు మా ప్రభుత్వం వచ్చాక వాళ్ళని వదిలిపెట్టే ప్రసక్తే లేదు ఇప్పటికైనా చట్ట పరంగా వ్యవరించాలి అని మర్రి జనార్ధన్ రెడ్డి అన్నారు

## నవరాత్రి ఉత్సవాలు అన్ని వర్గాలు సమన్వయంతో పని చేయాలి...

పర్వదినాలను శాంతియుత వాతావరణంలో కార్యక్రమాలు నిర్వహించుకోవాలి..

రామగుండం ఎమ్మెల్యే ఎం ఎస్ రాజ్ ఠాగూర్



**అగ్నిధార న్యూస్, (రామగుండం):** ప్రస్తుతం పర్వదినాల సందర్భంగా ప్రతి ఒక్కరు సమన్వయంతో వేడుకలు నిర్వహించుకోవాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పేర్కొన్నారు. ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కోల్ బెల్ట్ ప్రాంతాలో ఉన్న అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి పండుగలను నిర్వహించుకోవాలన్నారు. ఇదే క్రమంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కార్పొరేషన్ లోని వివిధ విభాగాల అధికారులతో పాటు పోలీస్, ఫైర్, హెల్త్ తదితర విభాగాలతో ఆయన సమన్వయ సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరు మట్టి గణపతి లను ఏర్పాటు చేసి పూజించాలని సూచించారు. ఆయన వెంట కార్పొరేషన్ అధికారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## సురవరం మరణం పార్టీ కి తీరని లోటు

మృతికి సంతాప సూచకంగా పలు డివిజన్ లలో ఉన్న పార్టీ పతాకాలను అవనతం చేసిన నాయకులు.

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సిపిఐ సీనియర్ నాయకులు, మాజీ జాతీయ కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు సురవరం సుధాకర్ రెడ్డి మరణం పార్టీకి తీరని లోటని సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు, ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ లు అన్నారు. సురవరం మృతికి సంతాప సూచకంగా స్థానిక భాస్కర్ రావు భవన్ లో ఉన్న జెండాలను కనకరాజు అవనతం చేయగా, జనగామ లో ఉన్న సిపిఐ జెండా ను సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్, పైవింక్లయిన్ చౌరస్తా లో ఉన్న సిపిఐ జెండా ను సిపిఐ జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్ లు అవనతం చేయడం జరిగిందని, ఈ సందర్భంగా సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు మాట్లాడుతూ తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని ఆయన పేర్కొన్నారు. ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని, సిపిఐ కి మూడు పర్యాయాలు జాతీయ కార్యదర్శిగా, పార్లమెంటు సభ్యులుగా రెండు సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చారని ఆయన అన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగుతామని అన్నారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, నాయకులు గోసిక మోహన్, తాళ్ళపెల్లి మల్లయ్య, మడికొండ ఓదేమ్మ, మాటేటి శంకర్, ఎం.ఎ.గౌస్, సూర్య, ప్రీతం, నవీన్, ఆసాల రమ తదితరులు ఉన్నారు.

## న్యాయ విజ్ఞానంతో పాటు సత్ప్రవర్తన అలవర్చుకోవాలి

అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీనివాస రావు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** విద్యార్థులు న్యాయ విజ్ఞానంతో పాటు సత్ప్రవర్తన అలవర్చుకోవాలని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ అండ్ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి డా.టి శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు.శనివారం గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ మండల న్యాయ విజ్ఞాన సదస్సు సంయుక్తంగా అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యక్తిత్వాన్ని పెంపొందించుకొని న్యాయ విజ్ఞానాన్ని సముపార్జించాలని,నేర ప్రవృత్తికి దూరంగా ఉండాలని సూచించార్ను,నాన్ని,విజ్ఞానాన్ని సముపార్జించి వివేకవంతులుగా మెలగాలన్నారు.తన దృష్టికి వచ్చిన కొన్ని ముఖ్యమైన కేసులను ప్రస్తావించారు.చట్టాలపై అవగాహన కల్పించుకోవడం ద్వారా తమను తాము రక్షించుకోవచ్చునని తెలిపారు.న్యాయం వెలువరించే ముందు వాదోపవాదన సమయంలో ప్రవేశ పెట్టిన సాక్ష్యాల ఆధారంగా పరిగణిస్తామని చెప్పారు.ఈ సదస్సులో వైస్ ప్రిన్సిపల్ ఏ.సాంబశివ రావు,డా.సుబ్బారావు, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డా.ఏం.నరేష్,డా.డి.కిరణ్మయి,వన్ టౌన్ ఎస్ఐ ఎల్. భూమేష్,ప్యానెల్ లాయర్ జి.భూమయ్య సీనియర్ అడ్వకేట్ జి.తిరుపతి రావు,న్యాయవాదులు దాదా సలాం,జీవన గ్లోరి,తరుణ్ పాల్ పాల్గొన్నారు.

## నేడు నియోజకవర్గంలో పర్యటించనున్న ఎమ్మెల్యే కసిరెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం పెద్దాపూర్ గ్రామ పంచాయతీలో 12 లక్షల రూపాయలతో నిర్మించనున్న అంగన్ వాడి భవనానికి శంకుస్థాపన, కంటోనిపల్లి గ్రామ పంచాయతీ నూతన భవనానికి ప్రారంభోత్సవం, కల్వకుర్తి మండలం యంగంపల్లి నుండి జిల్లెల్ల వరకు రెండు కోట్లతో బీటీ రోడ్లకు భూమిపూజ, జీడిపల్లి తాండలో నూతన అంగన్ వాడి భవనానికి శంకుస్థాపన,వెంకటాపూర్ తాండలో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించనున్నారు.కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు పాల్గొనగలరు.

# శాంతియుత వాతావరణం లో పండుగలు జరుపుకోవాలి.






**మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి.**
**సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.**
**డీజే లకు అనుమతులు లేవు.**
**గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం**
**వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి**
**: రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా**

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనరేట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా శనివారం రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిశోర్ ఝా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ....ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో - 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24l7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి మరియు ప్రమాదము జరగకుండా చూసుకోవాలి. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా ,అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయాల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 87126 56597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు.సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి గారు అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

# కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం దిగ్భ్రాంతికరం





**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సీపీఐ అగ్ర నాయకులు, నల్లగొండ మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం పట్ల ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన మరణం తెలంగాణ రాజకీయాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని చెప్పారు. సురవరం సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని ప్రజల కోసం, పేదల అభ్యున్నతి కోసం అంకితం చేశారనీ నల్లగొండ పార్లమెంటు సభ్యుడిగా ఆయన అందించిన సేవలు అపారమైనవని తెలిపారు. విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దమని వెల్లడించారు. ఆయన పోరాట స్ఫూర్తి, నిబద్ధత అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. వారి కుటుంబానికి, మిత్రులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుడిని కోరారు.

# మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ జిల్ల ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చౌదర్ పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ (75) వృద్ధాప్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందడం జరిగింది. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి నేరుగా ఇంటికి చేరుకొని మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ కు ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపుతూ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం గత వారం రోజుల క్రితం వేపూరి లక్ష్మమ్మ వృద్ధాప్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. పలువురు నాయకులు మాజీ ఎంపిటిసి మాడ్గుల పెంటమ్మ లేని చోటు తీరని లోటు అని మీ కుటుంబానికి అండగా ఉంటామని నాయకులు తెలిపారు. స్థానిక నాయకులు దహన సంస్కారాల కోసం మాజీ సర్పంచ్, మాజీ ఎంపిటిసి,రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏమీరెడ్డి భగవాన్ రెడ్డి మృతిచెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ,2500వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులు మాడ్గుల రామస్వామి, వేపూరి నరేష్ కి ఆర్థిక సాహయం స్థానిక నాయకుల అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధ్యాసమోని చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రవికిరణ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, ఆంజనేయులు, జంగయ్య రాఘవేందర్, శ్రీశైలం యాదయ్య, మల్లేష్, రామ్ చంద్రయ్య, మల్లయ్య, బాల మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

**ఆర్యవైశ్య సంఘం పట్టణ నాయకులు**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** శ్రావణ మాసం చివరి రోజు అమావాస్య పురస్కరించుకుని కల్వకుర్తి పట్టణంలోనీ బస్టాండు ఆవరణలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ముఖ్య అతిథిగా హాజరైన ఆర్యవైశ్య సంఘం నాయకులు బస్టాండ్ లోనీ ప్రజలకు వడ్డించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాసం ముగింపు అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో 400 మందికి పైగా ప్రజలు పాల్గొని బోజనాలు చేయడం జరిగింది అని ఇలాగే ప్రతి నెల అమావాస్యకి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం నాయకులు మకాం శేఖర్,జూలూరి వీరేష్ , సంబు రమణ, అప్పం శ్రీను,కిషోర్,ముత్యాలు రాఘవేందర్, కృష్ణయ్య, ప్రసాద్,సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ ఆడబిడ్డ వివాహానికి చేయూత

**టాస్క్ సి ఓ ఓ ఐకృత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణం సుభాష్ నగర్ కాలనీకి చెందిన తల్లితండ్రులు లేని నిరుపేద ఆడబిడ్డ మహేశ్వరి వివాహం సందర్భంగా కుటుంబ పరిస్థితిని స్థానికుల ద్వారా తెలుసుకున్న.ఐకృత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి 10,000 పదివేలు ఆర్థిక సహాయం అందించి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచారు. ఈసందర్భంగా అమ్మాయి కుటుంబ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గణేష్,శేఖర్,శ్రీను లతో పాటు ఝాన్సీ,గంగా తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి రాధాకృష్ణ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందజేత

**మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కడ్తాల్ మండలంలోని ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలకు రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ చైర్మన్, మాజీ జెడ్పిటిసి లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ బాధిత కుటుంబాలకు అందించారు.మక్తమాధారం గ్రామంలో శుక్రవారం సాయంత్రం నీగ్యారి రామయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి రామయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి రామయ్య మృతదేహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు అనంతరం రామయ్య కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం మండల కేంద్రంలో ఈ నెల 15వ తేదీన చల్లపల్లి గ్రామ సమీపంలో రాత్రి పూట జరిగిన యాక్సిడెంట్ లో మారమోని శివ తీవ్ర గాయాలతో మృతి చెందారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ట్రస్ట్ ద్వారా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఎంపిటిసి మంజుల చంద్రమౌళి మాజీ సర్పంచ్ సులోచన సాయిలు యాట నర్సింహ ఉప సర్పంచ్ గణేష్ మాజీ డైరెక్టర్ లయక్ ఆలీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ నాయకులు నరసింహ సత్యనారాయణ అశోక్ హెచ్ ఆర్ మహేష్ యాదయ్య మహేష్ బొద్దు కృష్ణయ్య జంగయ్య బాలరాజ్ జంగయ్య గోపాల్ చందు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఇంజమూరి ఈశ్వరయ్య హఠాత్తుగా మరణించారు.ఈవిషయాన్ని ముకురాల గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలుపుతూ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త నరేందర్ రెడ్డి, యాపర్ల నరేందర్ రెడ్డి, శ్రీనుగౌడ్, మల్లేష్, శరత్, రవి, వినోద్, జంగయ్య, చెక్కల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలని తపస్ డిమాండ్



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్నట్టుగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ తపస్ వనపర్తి జిల్లా శాఖ జాయింట్ కలెక్టర్ కేమ్య నాయక్కు వినతిపత్రం అందజేసింది.ఈ సందర్భంగా తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరప్రసాద్ గౌడ్, జిల్లా మీడియా కన్వీనర్ శశివర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# రిలీజ్ డేట్ ఫిక్స్.. 'బ్యూటీ' టీజర్ విడుదల

మంచి యూత్ ఫుల్ లవ్ స్టోరీకి, ఫాదర్ ఎమోషన్, మిడిల్ క్లాస్ టచ్ ఇస్తూ తీసిన సినిమా 'బ్యూటీ'. అంకిత్ కొయ్య, నీలఖి జంటగా నటించారు. జె.ఎస్.ఎస్.వర్ధన్.. మాటలు, దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని అడిదాల విజయపాల్ రెడ్డి, ఉమేష్ కుమార్ బన్సాల్ నిర్మించారు. ఇప్పటికే ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్లు, గ్లింప్స్, పాటలు వచ్చాయి. తాజాగా ఈ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. 'కూతురు అడిగింది కొనిచ్చేప్పుడు వచ్చే కిక్కు ఓ మధ్య తరగతి తండ్రికే తెలుస్తుంది.. తన కోసం కొంచెం కష్టపడాలి.. పడతాను' అనే ఎమోషనల్ డైలాగ్ ఈ మూవీ కథ ఏంటో చెప్పకనే చెప్పేస్తుంది. టీజర్‌లో విజయ్ బుల్గానిన్ సంగీతం అలరిస్తోంది. ఆయ్, మారుతీ నగర్ సుబ్రహ్మణ్యం తదితర చిత్రాలతో ఆకట్టుకున్న అంకిత్.. 'బ్యూటీ' చిత్రంతో ఇప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. సెప్టెంబర్ 19న ఈ మూవీని గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

# సస్పెన్స్ థ్రిల్లర్ 'త్రిశెంకినీ'



ఎన్.బి.జె. ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మాత ఎన్.బిక్కునాథ్ నాయక్ నిర్మిస్తున్న సినిమా త్రిశెంకినీ. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలో నటిస్తూ దర్శకత్వం వహిస్తున్నారు రంజిత్ కుమార్. పలువురు నూతన నటీనటులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో కనిపించనున్నారు. శుక్రవారం మెగాస్టార్ చిరంజీవి పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ హాస్య నటుడు బాబు మోహన్ అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నటుడు బాబుమోహన్ మాట్లాడుతూ "మెగాస్టార్ బర్త్ డే సందర్భంగా త్రిశెంకినీ సినిమా టైటిల్ లాంచ్ చేసుకోవడం సంతోషంగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి అన్నగారి మీద దేవుడు ఎంత ఆశీర్వాదం చూపించాడో, అంతే ఈ సినిమా మీద, మీ మీద చూపించాలని కోరుతున్నా"అని అన్నారు. నిర్మాత ఎన్. బిక్కునాథ్ నాయక్ మాట్లాడుతూ సస్పెన్స్ థ్రిల్లర్ జానర్‌లో ఓ సరికొత్త మూవీ చేశామని తెలిపారు. నటుడు, దర్శకుడు రంజిత్ కుమార్ మాట్లాడుతూ "ఈ చిత్రంలో జై జై మెగాస్టార్ అనే పాట రూపొందించాం. ఆ పాట మెగాభిమానులు ఎవరైనా ఉపయోగించుకోవచ్చు. కాపీ రైట్ లేదు. మీ అందరి ఆశీర్వాదంతో మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా"అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా.రాజేంద్రతో పాటు చిత్ర బృందం పాల్గొంది.








# స్టార్ హీరోయిన్ కూతురు ఎంట్రీ.. ఘట్టమనేని జయకృష్ణతో ఫస్ట్ సినిమా!

ఘట్టమనేని కుటుంబం నుంచి మరో హీరోను లాంచ్ చేసేందుకు అంతా సిద్ధం అయినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మహేశ్ బాబు పాన్ ఇండియా రేంజ్‌లో సత్తా చాటుతున్నారు. త్వరలో ఆయన సోదరుడు రమేశ్ బాబు కుమారుడు జయకృష్ణ చిత్ర పరిశ్రమలో ఎంట్రీ ఇచ్చేందుకు రెడీగా ఉన్నాడు. మహేశ్ కి అన్నయ్య అయిన రమేశ్ బాబు కూడా హీరోగా పలు చిత్రాలు చేశారు గానీ పెద్దగా నిలదొక్కుకోలేకపోయారు. తర్వాత వ్యాపారాలు చూసుకున్నారు. కొన్నేళ్ల క్రితం అనారోగ్య సమస్యలతో ఆయన చనిపోయారు. బాబాయ్‌గా జయకృష్ణను ఇండస్ట్రీకి పరిచయం చేసే బాధ్యతను మహేశ్ తీసుకున్నారు. ఘట్టమనేని వారసుడు జయకృష్ణకు జోడీగా బాలీవుడ్ హీరోయిన్ రవీనా టాండన్ కుమార్తె రషా టాండానీ టాలీవుడ్‌కు పరిచయం కానుందని వార్తలు వస్తున్నాయి. ఆమె ఇప్పటికే బాలీవుడ్‌లో ఆజాద్ అనే సినిమాలో నటించింది. – రషా తైక్వాండోలో బ్లాక్ బెల్ట్ పొందింది. సోషల్‌మీడియాలో ఎప్పుడూ యాక్టివ్‌గానే ఉంటుంది. ఇప్పుడు వీరద్దరూ కలిసి సినిమా చేస్తున్నట్లు వార్తలు రావడంతో నెట్టింట వైరల్ అవుతుంది. 'ఆర్ఎక్స్ 100', 'మంగళవారం' సినిమాల ఫేమ్ దర్శకుడు అజయ్ భూపతిని దర్శకుడిగా తీసుకున్నారని సమాచారం. ఎమోషనల్ లవ్ స్టోరీతో జయకృష్ణను చిత్రపరిశ్రమకు పరిచయం చేయాలనే ఆలోచనతో అజయ్ భూపతి ఉన్నారని టాక్. మహేశ్ బాబుని లాంచ్ చేసిన నిర్మాత అశ్వనీదత్.. జయకృష్ణని కూడా ఒక నిర్మాతగా పరిచయం చేయబోతున్నారని ఇండస్ట్రీలో టాక్. ప్రస్తుతం అంతా ఫిక్స్ అయినప్పటికీ, త్వరలో ఈ విషయమై క్లారిటీ ఇస్తారు. ఇకపోతే మహేశ్.. రాజమౌళి సినిమా బిజీలో ఉన్నారు. ప్రస్తుతం షూటింగ్ కి విరామం ప్రకటించడంతో జయకృష్ణ లాంచింగ్ పనులు చూస్తున్నారట.

# భలే ఇరకాటం వచ్చిందోయ్



సెప్టెంబర్ 5 విడుదల కావాల్సిన మిరాయ్ వాయిదా పడటం ఖాయమేనని విశ్వసనీయ సమాచారం. ఇప్పటిదాకా ప్రమోషన్లు పూర్తి స్థాయిలో మొదలు పెట్టకపోవడం, ఫెడరేషన్ సమ్మె వల్ల బ్యాలన్స్ ఉన్న ముఖ్యమైన పనులు ఆగిపోవడం ఫైనల్ కట్ ని ఆలస్యం చేస్తున్నాయని ఇన్ సైడ్ టాక్. ఇప్పటికిప్పుడు అవన్నీ పూర్తి చేసుకుని పది రోజుల్లో సిద్ధం చేయడం జరగని పనని భావించడంతో వాయిదా వైపే మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. ఇది చూచాయగా తెలిసిన మరుక్షణం సోషల్ మీడియా స్టార్ మౌళి హీరోగా రూపొందిన లిటిల్ హార్ట్స్ సెప్టెంబర్ 5 వచ్చేందుకు రెడీ అవుతోందట. అనౌన్స్ మెంట్ ఏ నిమిషమైనా రావొచ్చు. ఇప్పుడు మిరాయ్ చేతిలో ఉన్నది సెప్టెంబర్ 12 ఒకటే. అక్కడేమో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కిష్కిందపురి ఉంది. దానితో కాంపిటేషన్ గురించి టెన్షన్ అక్కర్లేదు కానీ ముందైతే నిర్ణయం తీసుకుంటే వాళ్ళు వెనక్కు తగ్గడమో లేదా బయ్యర్లు థియేటర్ల సర్దుబాటు గురించి మాట్లాడుకోవడమో చేయొచ్చు. మాస్ జాతర ఎలాగూ వచ్చే సూచనలు లేవు కాబట్టి ఆ డేట్ సేఫ్ అవుతుంది. సెప్టెంబర్ 25 ఓజి ఉంటుంది. దానితో ఢీ కొట్టడం ఎంత మాత్రం సేఫ్ కాదు. అసలు మిరాయ్ నిర్మాత టిజి విశ్వ ప్రసాదే దానికి ఒప్పుకోరు. లేదంటే అక్టోబర్ కు వెళ్లడం తప్ప మిరాయ్ కు మరో ఆప్షన్ ఉండదు. ఇదో పెద్ద సస్పెన్స్ గా మారిపోయింది. హనుమాన్ తర్వాత చాలా గ్యాప్ తీసుకుని చేసిన సినిమా కావడంతో తేజ సజ్జకు మిరాయ్ సోలో రిలీజ్ చాలా కీలకం. హనుమాన్ టైంలో సంక్రాంతి సీజన్ కాబట్టి మహేష్ బాబు, నాగార్జున, వెంకటేష్ ను తట్టుకుని కంటెంట్ బలంతో గెలిచాడు. ప్రతిసారి పరిస్థితులు అంత సానుకూలంగా ఉండవు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com